మహా చందనాది తైలము
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు
మొగుట్టి మెదడుకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఆంధ్రపత్రిక.

అమెరికన్
లౌడ్‌స్పీకర్లు అద్దెకు
దొరకును.
విక్టరీ స్టోర్సు,
మెయిన్ బజారు, గుంటూరు.
మరఫీ రేడియోలు దొరకును.

316703

The Andhra Patrika, Madras. | Regd No 1118. Vol. 33 MONDAY 3rd FEBRUARY 1947 No. 258 వెల ఒకఅణా | Founder: K. Nageswara Rao

గాంధీజీ అధ్వర్యాన ప్రపంచ శాంతివాదుల సమావేశం

"ఏడాదిలోనే బర్మారాజ్యాంగాన్ని అమలుపరచగలవని ఆశిస్తున్నాం"

కరాచీలో జనరల్ ఆంగ్‌సాన్ ప్రకటన

కరాచీ, ఫిబ్రవరి 1: బర్మా రాయబార వర్గ నాయకుడున్నూ, తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడున్నూ అయిన జనరల్ ఆంగ్‌సాన్, గృహశాఖా సభ్యుడు థాకిన్ మియా, యూఎన్‌టుట్ ఇవాళ ప్రత్యేక విమానంలో లండన్‌నుండి కరాచీ వచ్చారు. రేపు రంగూన్‌కు బయలుదేరతారు. సింధు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అయిన ఎ. పి. భగూనూర్, డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేటు ఫరూకీ రాయబారవర్గానికి కరాచీ విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు.

వాణిజ్యశాఖా సభ్యుడు యూబాచే, థాకిన్ బాసిన్ కరాచీకి రేపు వస్తారని తెలుస్తున్నది.

యూసాన్ లండన్లోనే ఉన్నాడు; చికిత్స చేయించుకోడానికి ఇంకా కొన్ని రోజులపాటు లండన్లో ఉంటాడని తెలుస్తున్నది

యుటిన్‌టుట్ కరాచీలో పత్రికా ప్రతినిధులతో ఇలా మాట్లాడినాడు:—"బ్రిటిషు ప్రభుత్వంవారు మేము చెప్పింది అంతా చాలా శ్రద్ధతోనూ సానుభూతితోనూ విన్నారు. ప్రధానమైనటువంటి విగత విషయాలలోనూ మాకు సంతృప్తికరమైన విధంగా రాజీకుదిరిందనే నేను భావిస్తున్నాను.

బర్మా ప్రజలకు ఈ ఒడంబడిక విషయాలను వివరించి ఆదేశాలు మరుతులను వారి చేత ఆమోదింపజేయడమే మేము ఇప్పుడు నిర్వహించవలసినటువంటి కర్తవ్యం. 1930 వ సంవత్సరపు రాజ్యాంగము భూస్థాపితమైంది; దానికి ఉద్ధరించడానికి ఏమాత్రమూ అవకాశం లేదన్న మాట మాత్రం నిస్సందేహం. ఏప్రిల్ మాసంలో జరగనున్న ఎన్నికలు పాతచట్టం ప్రకారం శాసనసభలు ఏర్పాటుచేయడంకోసం కాదు. బర్మా జాతీయులతో కూడిన రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేయడానికి ఈ ఎన్నికలు కడగనున్నవి. దైతీవారి జోక్యం లేకుండా నూతన రాజ్యాంగాన్ని స్వతంత్రంగా రచించడానికి ఈ పరిషత్తుకు అధికారమున్నది.

బర్మా సంపూర్ణంగా స్వతంత్రమైన రాజ్యమౌతుందా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, యుటిన్‌టుట్ ఇలా అన్నాడు:—"బర్మా భవిష్యత్తు ఇప్పుడు పూర్తిగా బర్మీయుల చేతుల్లోనే ఉన్నది. నూతన రాజ్యాంగాన్ని సత్వరంగా రచించాలి; ఇంతలో ఏ విధంగా కొత్త రాజ్యాంగం అమలుజరగగలదు; రాజ్యాంగాన్ని అమలుజరిపే విషయంలో, తమ చేతిలో ఉన్నంతవరకూ, తాము శాయశక్తులా సహకరిస్తామని బ్రిటిషుప్రభుత్వం మాకు హామీ చేసింది."

రాయబారవర్గ సభ్యులలో కలిగిన అభిప్రాయభేదం గురించి ప్రస్తావిస్తూ, బర్మా ప్రజల ఆశయాలూ లక్ష్యాలూ ప్రస్తుతి ఒప్పందంవల్ల సంపూర్ణంగా నెరవేరజాలవని వారి అభిప్రాయమనీ కాని రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలయిన తరువాత కార్యకలాపములను ముగించిన వెంటనే బర్మాకు సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించగలదని తాము నిస్సంశయంగా విశ్వసిస్తున్నందున, మిగతా ఇద్దరు సభ్యులతోనూ తాము ఏకీభవించలేక పోతున్నామనీ, చెప్పాడు.

కొండజాతులను బర్మాలో కొన్నడం విషయం ఎత్తుకొని అఖండ బర్మాయే తమ లక్ష్యమనీ, కాని కొండజాతులను బలాత్కరించి అయినా బర్మాలో చేర్చాలనే కోరిక తమకు లేదనీ యూటిన్‌టుట్ చెప్పాడు.

మిత్రరాజ్య సమితితో ప్రాతినిధ్యం సంపాదించడానికి బర్మా ప్రయత్నిస్తుందనీ, లండన్లో బర్మా ఒక హైకమీషనర్ను నియమించనున్నదనీ, బర్మాకు విదేశాలతో రాయబార సంబంధాలు ఏర్పాటు చేసిపెట్టడానికి బ్రిటిషు ప్రభుత్వం తమ తరఫున కృషిచేస్తుందనీ చెప్పాడు.

బ్రిటిషు ప్రభుత్వానికీ బర్మా ప్రతినిధులకున్నూ ఈవారం ప్రారంభంలో లండన్లో జరిగిన ఒప్పందాన్ని ఆమోదించవలసిందిగా బర్మా తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడైన యు ఆంగ్‌సాన్ నేడు బర్మా ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశాడు. ఏడాది తిరిగేలోపుగా బర్మాకు స్వాతంత్ర్యం సిద్ధించగలదని యు. ఆంగ్‌సాన్ ఈ ప్రకటనలో వాగ్దానం చేశాడు.

యు. ఆంగ్‌సాన్ ప్రకటనలో ఇలా ఉన్నది:—మనము లాగడ కోరిన కోరికలు సంపూర్ణంగా నెరవేరలేదన్నమాట వాస్తవమే కాని ఈ కోరికలను శాంతియుతమైన విధంగా సఫలం చేసుకోడానికి వీలైన ప్రాతిపదిక ఒకటి లభించింది. ప్రజలు ప్రశాంతంగా ప్రవర్తిస్తూ అందరూ సమానంగా వాంఛించే స్వాతంత్ర్య లక్ష్యాన్ని సాధించడానికి కలిసికట్టుగా కృషి చేయడం ఇప్పుడు అత్యంతమూ అవసరం."

సేవాగ్రామంలోనో, శాంతినికేతనంలోనో జరపడానికి ఏర్పాట్లు

మహాత్మునితో మిత్రుల సమాలోచన



అమెరికనులు, (నొకాళీ) ఫిబ్రవరి 1: ఈ సంవత్సరంలోనే ఎప్పుడోఒకప్పుడు భారతదేశంలో అఖిలప్రపంచ యుద్ధప్రతికూలవాదుల మహాసభ నొకదానిని సమావేశపరచవలెనని కోరుచు గాంధిమహాత్మునితో అమెరికనుమిత్రులు, భారతీయులు, యూరోపియనుమిత్రులు, ప్రస్తుతము సంభాషణలు సాగించుచున్నారు. అన్ని రాజ్యాలలోని యుద్ధప్రతికూలవాదులకందరికిని మహాత్ముడు ఆహ్వానములనుపంపును.

ఈ అఖిల ప్రపంచసభ సేవాగ్రామంలోగాని, శాంతినికేతనంలోగాని జరుగవచ్చును. 7 దినములు జరుగును. 7 దినములు నిరంతర ప్రార్థన జరుగును. సుస్థిర ప్రపంచశాంతి ప్రతిష్ఠితమగు గూర్చి చర్చలు జరుగును. యీ విషయమై హోరేస్ అలెగ్జాండరుగారు గాంధీజీతో చాలా సార్లు కలిసికొని మాట్లాడుచున్నారు

హోరేసు అలెగ్జాండరుగారు యిలా అన్నారు:

భారతదేశపు భవిష్యత్ రాజకీయ స్వరూపమెట్లు కడగనుండినప్పటికీ, దేశంలోని వివిధప్రాంతాల ప్రజలు యిదివరకు పాటించువారిలో కలిసిమెలిసి స్నేహపూర్వకంగా బ్రతకగలరని నేను నమ్మాను. ఈ పరస్పర సహకారమునే బెంగాలు ప్రజలకు మహాత్ముడుబోధించుచున్నాడు. ఈ బెంగాలు ప్రజలద్వారా యావత్ప్రపంచమునకు బోధించుచున్నాడు.

"ఇకబ్రిటిష్‌ప్రభుత్వవైఖరి ఎలావుంటుందో చూడాలి"

లీగ్‌నిర్ణయం: కాంగ్రెస్‌కార్యవర్గసభ్యులసూచన

ఢిల్లీ, ఫిబ్రవరి 2: యునైటెడ్ ప్రెస్ ప్రతినిధితో మాట్లాడుచు కాంగ్రెసు పరిష్కింగుకమిటీలోని సభ్యులొకరు యిలా అన్నారు.

రాజ్యాంగపరిషత్తులో ముస్లిం లీగు పార్టీవారు పాల్గొనుటకు వీలులేదని తీర్మానించారు. అందువల్ల యిప్పుడు కాంగ్రెసు పరిష్కింగుకమిటీ తొందరపడి జరూరుగా సమావేశము కావలసిన అగత్యమేమియు లేదు.

వైస్రాయిగాని బ్రిటిషు అధికారులుగాని ఈపరిస్థితిలో ఏవిధంగా ప్రవర్తిస్తారో ఇంకా చూడవలసియున్నది. రాజ్యాంగ పరిషత్తులో చేరని లీగ్ పార్టీ ప్రతినిధులను తాత్కాలిక ప్రభుత్వోద్యోగులలో వైస్రాయి ఉండనిచ్చునా? అనిషయంలో వైస్రాయిని కాంగ్రెసు ప్రతినిధులైన తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు ఒత్తిడి చేయవలరు. డిసెంబరు 6 తేదీగల బ్రిటిషు ప్రభుత్వ ప్రకటనలో వివరింపబడిన మరతులకు అనుగుణంగానే అఖిలభారత కాంగ్రెసుకమిటీ యిదివరలో చేసిన తీర్మానము ఉన్నదా లేదా యను విషయమై లండనులోని బ్రిటిషు అధికారులు తమ అభిప్రాయమును స్పష్టీకరించవలసి యున్నది.

చేరుతుంది

లాహోరు, ఫిబ్రవరి 1: కాంగ్రెసు పరిష్కింగుకమిటీ సభ్యులైన సర్దార్ ప్రతాప సింగుగారు యిలాఅన్నారు

నేడు కాకపోతే రేపైనా లీగుపార్టీవారు రాజ్యాంగ పరిషత్తులోనికి తప్పకుండా వచ్చిచేరుతారు.

తమకు అనుకూలమైన మరతులనే వీలైనంత ఎక్కువగా సాధించడంకోసం దేశం సాగించుటకోసం వారు ఈ శాలయాపన చేస్తున్నారు. కాంగ్రెసుచేసిన తీర్మానంలో ఆక్షేపించదగినది ఏమున్నీ లేదు. కాంగ్రెసుచేసిన తీర్మానంలో అవసరమైన మాటఏమున్నీ లేదు.

రఫీఅహమ్మదు కిద్వాయిగారు

జిన్నాగారు కేవలము కాలహరణము కొరకై కరాచీలో చేసిన తీర్మానమును చేయుట పంథవించినదనియు, రాజ్యాంగ పరిషత్తువారు జిన్నాకొరకై వేచియుండక పని సాగించవచ్చునని యు సంయుక్త వరగణాలప్రభుత్వపు స్వదేశాంగ శాఖామంత్రి గౌరు రఫీఅహమ్మదు కిద్వాయిగారు అన్నారు.

"ప్రధానపరిశ్రమలను ప్రభుత్వమే నడపడం అవసరం"

ప్లానింగుసలహా సంఘనివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: దేశంలో ప్లానింగు విధానాన్ని యితోధికంగా అభివృద్ధిచేయుటకు కేంద్రప్రభుత్వానికి కొన్ని ముఖ్యమైన శిఫారసులుచేస్తూ ప్లానింగు సలహాసంఘం యివ్వాళ ఒక నివేదికను ప్రచురించింది. దేశంలో కొన్ని ప్రధాన పరిశ్రమలను ప్రభుత్వం తనవశంచేసుకొని నిర్వహించాలన్నది యీ శిఫారసులలో ముఖ్యమైనది. గృహపరిశ్రమలను వ్యవసాయాన్ని, పరిశ్రమలను, ఖనిజసంపదను, గైర్వేవులను, అభివృద్ధి చేయడానికి, కూడుముందు దేశీయప్లానింగు యంత్రాన్ని నిర్మించాలనీ యభివృద్ధికి రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం సూచించిన పథకాలను పరిశీలించి వాటిని సంఘటితపరచాలి.

దేశీయ విదేశీయ వాణిజ్యాలలో ప్రభుత్వం యోగ్యమైనదిగా వర్తించాలనీ, దేశీయ, విదేశీయ చామణి పరపతి విషయాలలో ప్రభుత్వమేకమైన ఆర్థిక విధానాన్ని అవలంభించాలనీ యీ కమిషన్ సూచించాలి. ముడిపదార్థాల కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రైయారిటీ నమూనా

(2-వ పేజీ చూడుడు)

మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షం

ప్రజారక్షణ ఆర్డినెన్సును ఖండిస్తూ సభ్యులప్రసంగం

చెన్నపురి, ఫిబ్రవరి 2: మద్రాసు శాసనసభల కాంగ్రెసుపక్ష సమావేశము ఈరోజు ఉదయము ప్రకాశంపంతులు గారి అధ్యక్షతనను కాంక్విటింగ్ హాలులో జరిగింది. ఇటీవల అమలు పరచిన ప్రజారక్షణ ఆర్డినెన్సును ఆమోదించవలసిందని ప్రకాశంగారు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. వైద్యనాథయ్యరుగారు ఈ ఆర్డినెన్సును ఆమోదించడానికి వీలులేదని, అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో మాదిరి 'గూండాచట్టం' అని పేరేశాసనం ఒకటి చేసిఉండవలసిందని సూచించారు. వీరొక సవరణను ప్రతిపాదించారు. యస్. యస్. పరదాచారిగారు మాట్లాడుతూ ఈ ఆర్డినెన్సును అమలు జరుపడానికి పూర్వం గాంధిజీనీ, రాష్ట్రనాయకులనూ ప్రకాశంగారు సంప్రతించి ఉండవలసిందన్నారు. వెనుక రాజగోపాలాచారిగారు ప్రధానిగా ఉండగా ఇలాంటి పరిస్థితులే వచ్చినప్పుడు అప్పటి క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌ను సవరించవలసి గాంధిజీ అడగ్గా, గాంధిజీ అలాంటి తగదని సలహా ఇచ్చినందున రాజగోపాలాచారిగారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారనీ చెప్పారు. పరిస్థితులు ఈవిధంగా విషమించుతూ ఉంటే ఏంచేశారని అడిగారు. ఇంతకూ ప్రధానిలో ప్రజలకు విశ్వాసం పోయిందనీ, పార్టీ విశ్వాసాన్నికూడా ఆయన కోల్పోయినాడనీ అందువల్ల ఈ ఆర్డినెన్సు అవసరం అయి దనీ అన్నారు.

అల్లూరు సత్యనారాయణ రాజుగారు కూడా ఆర్డినెన్సును నిరసిస్తూమాట్లాడారు.

ఆర్డినెన్సులో కొన్ని ఆక్షేపణీయమైన అంశాలు న్నాయని, వాటిని తీసివేసి, సామాన్య పౌరహక్కులకు భంగకరంగా ఉండట్టి విధంగా వేరేబిల్లు తయారుచేసి అసెంబ్లీలో ప్రతిపాదింపవలసిందని మాధవ మీనన్ గారు ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ సవరణనే పార్టీ ఆమోదిస్తుందని తెలుస్తున్నది.

"మెనారిటీలకు హామీ ఇవ్వడానికి లీగ్ ఇష్టపడడంలేదన్న మాట"

లీగ్‌కార్యవర్గ విపరీతవైఖరి: ఆలీజహీర్ ఖండన

ఢిల్లీ, ఫిబ్రవరి 1: 'నిరాకరణ విధానమును మానివేసి యింకను మెండిపట్టుదలతో అనుసరించుచుండుట చాలా నిరుత్సాహము కలిగించుచున్నది. రాజ్యాంగ పథకమును నిరాకరించుటకు బదులు, ఇంతవరకు ప్రజాప్రతినిధి పరిషత్తువారు చేసిన పనిలో లోపములు చూపించుటకు బదులు ముస్లిమ్‌లీగు నాయకులు 'బి', 'సి' గ్రూపులలోని మైనారిటీలవారికి హామీ లందియ్యబడిన యెడల ప్రతిష్టంభనము తొలగియుండెడిదని తలతును' అని తాత్కాలిక భారతప్రభుత్వ మాజీసభ్యుడు ఆలీజహీర్‌గారు కరాచీలో ముస్లిమ్ లీగు కార్యకర్తగువారు గావించిన తీర్మానమును విమర్శించుచు చెప్పిరి: "తమ వర్గములోనుండు మైనారిటీలను గౌరవదృష్టులతోచూడ ముస్లిమ్‌లీగు సిద్ధముగాలేదు. ఇట్టిసందర్భమున ముస్లిమ్ మైనారిటీని, వారి కోర్కెలను యితరులు గౌరవింపవలెననీ లీగు యెట్లు కోరుచున్నదో అర్థముకాకున్నది. ముస్లిమ్‌లీగు పరిష్కింగ్ కమిటీవారు అవలంబించిన వైఖరి యెంత అసంగతమో మహమ్మదీయ మహాజనులు గ్రహించెదరని యింకను నేను ఆశించుచున్నాను" అని ఆలీజహీర్‌గారనిరి. ఆ. ప్రె.

షియాసభాధ్యక్షుని నిరసనము

బొంబాయి, ఫిబ్రవరి 1: అఖిలభారత షియామహాసభాధ్యక్షుడగు హుస్సేను భాయ్‌లాల్జీగారు లీగుకార్యవర్గ తీర్మానముపై వ్యాఖ్యానము గావించుచు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: "స్వేచ్ఛగాను, నిష్కపటముగాను జరుగు చర్చలలో పాల్గొన లీగు నాయకులు యిష్టపడుటలేదను భావము ఈ తీర్మానమువల్ల యేర్పడవచ్చును. ఇట్టి సమాలోచనలు జరిగినమీదట తమ అనుమానము లనిజమైనవని తేలినయెడల వానిని ప్రజలయెదుట నుంచుట ఉచితముగానుండును. ఇట్లు తానియెడల మాతృదేశస్వాతంత్ర్యమును ఆలస్యము చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవని ప్రజలు తలపవలసియుండును. ముస్లిమ్‌లీగువారు పునర్విచారణగావించెదరని, సహకారభావము చూపెదరని ఆశించుచున్నారు." ఆ. ప్రె.

అగ్రరాజ్యత్రయ సభ

అమెరికాలో జరగవలెనని ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 1: 'సమాటు జరుగు మూడు పెద్ద రాజ్యాలవారి సభకు క్లెమెంట్ ఎటీ, జనరలిస్మో స్టాలిన్ గారలు వాషింగ్టనుకు వచ్చిన యెడల వారిని నేను అత్యంత సంతోషపూర్వకముగా కలిసికొనెదను. యుద్ధసమయమున అమెరికా, బ్రిటన్, రష్యా నాయకుల మధ్య జరుగుచుండిన సభలను పునరుద్ధరించే యెడల, అట్టి సభను అమెరికా తీరమును బట్టి నేను కోర్కె పడుదును' అని ప్రెసిడెంటు ట్రూమెను పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటించెను.

ఇటీవల జనరలిస్మో స్టాలిను ఎలియుటు రూజువెల్టుతో మాట్లాడుచు యికముందు రెండు రాజ్యములవారు ఒక్కసారిగాక అనేకసార్లు సమావేశ మగుదురని తాను ఆశించుచున్నట్లు చెప్పెను. ఈ ప్రకటనపై వ్యాఖ్యానము చేయుచు ప్రెసిడెంటు ట్రూమెన్ పై విధముగా చెప్పెను.

'ఇట్టి సభను యేర్పాటు జరుగుచున్నట్లు నాకు తెలియరాలేదు. వెనుకటికి బ్రిటను, రష్యాదేశ నాయకులను వాషింగ్టనులో కలిసికొనుట నాకు అత్యంత సంతోషదాయకముగా నుండును' అని ఆయన చెప్పెను.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సంవత్సరాదిసంచిక
ఎప్పటి రీతిగానే, సర్వజిత్ సంవత్సరానికి ఉగాది సంచికను ప్రకటింపబోతున్నాము. రాజకీయ, ఆర్థిక, సాంఘిక, పారిశ్రామికాది నానావిధ వ్యాసాలతోనూ, కథలూ, కవితలూ, నాటికలూ మొదలైన వాటితోనూ, ఉత్తమకళాకారుల, శిల్పచిత్రాలతోనూ సంకలితమై, విజ్ఞానానికీ, వినోదానికీ గూడ అకరమైనదీ ఈ ఉగాది సంచిక పరిగా ఈ ఉగాది నాటికి ప్రకటింప సంకల్పించినాము.
ఇందులో తెలుగు చిత్రకారులు యథాపూర్వముగా మా ఉద్యమానికి సాయపడి సంచిక సౌష్ఠవానికి దోహదం కలించవలెనని ప్రార్థిస్తున్నాము. వ్యాసాలూ, బొమ్మలూ అన్నీ ఈనెల ఫిబ్రవరి 10 వ తేదీలోగా పంపవలెనని కోరుచున్నాము.
సంపాదకుడు.

లీగ్‌ను ప్రతిఘటించడానికి జాతీయముస్లిముల సన్నాహం

మౌలానా ఆజాద్‌తో నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: అందరు కలిసి అవలంబించవలసిన విధానమును నిర్వచించుటకు గాను సింధు జమైతుల్ ఉలేమా హింద్, కాంగ్రెస్సు, షెడ్యూల్డు, ముస్లిమ్ మజ్లిసు నేడు ఇండియా ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ గారితో చర్చలు జరిపిరి. తుది నిర్ణయము గావించవలేదని తెలియుచున్నది. ఐనప్పటికి రాబోవు మాసమున లీగు జెనరల్ కౌన్సిలియల్ సభ యొకటి సమావేశ పరచబడవచ్చును. ఆ సభ దేశమునందలి పరిస్థితులను సింహావలోకనము గావించును. అందరు కలిసి ముస్లిమ్‌లీగును ప్రతిఘటించుటకు చర్యలు గైకొనును. (ఆ. ప్రె.)

చైనాలో అమెరికా జోక్యము

రష్యన్‌వ్యాఖ్యాత విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 1: "చైనా అంతర్యుద్ధములో మధ్యవర్తిత్వము నెరపుచున్న మార్షలు సభ్యులసంఘమునుండి ఉపసంహరించుకొన అమెరికా నిశ్చయించుటవల్ల అమెరికా విదేశాంగ విధానములో ఒక ఘట్టము సమాప్తమైనట్లు స్పష్టమగుచున్నది. అని సోవియటు ప్రభుత్వ పత్రిక 'ఇజ్‌వెస్టియా' అంతర్జాతీయ వార్తా వ్యాఖ్యాత చెప్పుచున్నాడు

"మార్షలుతోకూడిన సంఘము నందు అమెరికనులు గాక కొమింటాంగు, కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులువుండిరని అందరికి తెలిసియేయున్నది. 1945 నవంబరులో జనరల్ మార్షలు చైనా చేరినతరువాత అమెరికావారి ప్రోత్సాహముపై ఈసంఘ మేర్పడబడెను. ఇదివరలో చైనాయందు అమెరికాతాయబారిగానున్న మేజర్ జనరల్ పాట్రిక్ హర్లీ చైనాయందలి అభివృద్ధి నిరోధకవర్గముల వారికి చురుకుగా తోడ్పడు విధాన మవలంబించెను. చైనాను ఏ ముచేయవలెనని చైనాలో ప్రజాస్వామ్యమును ప్రతిష్ఠింపవలెనా 1945 నవంబరు సెంబరులో మాస్కోయందు జరిగిన విదేశాంగమంత్రులసభ కోరుటచేత అమెరికావారు చైనాలో తమవిధానమును కొంతవరకు మార్చుకొనవలసి వచ్చెను. వినప్పటికి, అప్పటినుండి అమెరికావారు మధ్యవర్తిత్వము చేయుపాషన చైనా ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుచుండిరి. అమెరికావారు తమ అండనున్నారను ధైర్యముతో కొమింటాంగు కమ్యూనిస్టులతో చేసికొన్న యుద్ధరాహిత్య ఒడంబడికను నిరాకరించెను అని ఇజ్‌వెస్టియా పత్రిక అంతర్జాతీయ వార్తా వ్యాఖ్యాయచున్నాడు.

నేలము

ఇందుమూలమున యానన్మందికి తెలియచేయనగునేమనగా: ఎం.ఎస్.ఎం. లైక్వ D. G. M. (G. S.) వారి యిస్ట్రిక్టన్సు ప్రకారము గవర్నమెంటు జీలుదారులైన చారీ అండ్ కంపెనీవారిచే 1947-వ సం॥ ఫిబ్రవరి 5-వ తేదీ ఉదయము 10 గంటలకు రాయపురములోని ఓల్డు ఇంజన్ షెడ్‌వద్ద, డబ్బా కాఫీ పౌడరు, జేకింగు పౌడరు, టాయిలెట్టు, సబ్బులు, సాసెస్, రండి, జామ్సు, జెల్లీలు, డబ్బా చేపలు, డబ్బాపండ్లు, ఎప్సమ్ సాల్టు, నూడింగ్ పౌడరులు, ఫేస్ పౌడరులు, క్లీనింగు, బూట్ బ్రషులు, క్రీములు, రేజరులు, బ్లేడులు డెంటిఫ్రయిస్, పేస్టులు, హెయిర్ లోషనులు, సిగరెట్ హోల్డరులు, మెటల్ పాలిష్లులు, బూట్ పాలిష్లులు, వాచ్ స్ట్రాపులు వగైరాలు బహిరంగవేలంలో అమ్మబడును.

ప్రకటన

నిమ్నజాతి విద్యార్థులకు, భారత ప్రభుత్వపు ఉచిత విద్యార్థివేతనము

మెట్రిక్యులేషన్ చదువుకు పైన

సైంటిఫిక్, టెక్నాలజికల్, మరియు సెలెక్టుచేసిన ఇతర వృత్తి విషయములలో (Professional subjects) విద్యాభ్యాసము చేయు గోరు, బ్రిటిషు యిండియాలోని నిమ్నజాతి విద్యార్థులనుండి, ఇండియా ప్రభుత్వపు 1947-48 సం॥పు ఉచితవిద్యార్థి వేతనములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ స్కాలర్ షిప్పులు భారతదేశమున విద్యాభ్యాసమునకే వర్తించును.

న్యూఢిల్లీలోని సెక్రటరీ, షెడ్యూల్డు కాస్టు స్కాలరు షిప్పు బోర్డు, ఎడ్యుకేషనల్ డిపార్టుమెంటు వారికి, దరఖాస్తు చేసి, 'అభ్యర్థులకు యిన్‌స్ట్రక్షన్సు' ప్రతులు, నిర్ణీత దరఖాస్తు ఫారములు యీ యాచిత వేతనములకు సంబంధించిన రెగ్యులేషనులు, ఉచితముగ బడయవచ్చును. తామే కడసారిగా విద్యాభ్యాసము చేసిన సంస్థయందలి ప్రధానోద్యోగి ద్వారా, నిర్ణీత ఫారములలో అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపించవలెను. నిండు దరఖాస్తు చేసి సెలెక్టుచేయబడని అభ్యర్థులు తిరిగి క్రొత్తగా దరఖాస్తు చేయవలయును. దరఖాస్తులు తీసికొనుటకు కట్టబడవలసిన తేదీ 1947 ఏప్రిల్ 30-వ తేదీ.

గాయకులు కావలెను

గ్రామపునర్నిర్మాణము

విశాఖపట్టణం జిల్లాలో ప్రస్తుతము గ్రామపునర్నిర్మాణప్రణాళిక అమలులో నున్న పెందుర్తి, గాజువాకలలో మద్యపాన నిషేధమువలన ప్రజలలో కలుగు లేమిని పోగొట్టే పాటలు పాడి ఉత్సాహము కలుగజేయుటకు ఇద్దరు గాయకులు (Ballad Singers) కావలెను.

జీతము—నెలకు రు 35/- + రు16/- అలవెన్సు

యోగ్యతలు :—

(i) కనీసము ఎనిమిదవ తరగతి సర్టిఫికేటు కలిగి యుండవలెను.
(ii) పాటలు పాడుటలో అనుభవము, ఉత్సాహము కలిగి యుండవలెను.
(iii) వయస్సు 20-35 సం॥లుండవలెను.
(iv) సత్ప్రవర్తన గూర్చి యోగ్యతా పత్రము లుండవలెను.

దరఖాస్తులు శ్రీ విశాఖపట్టణము జిల్లా కలెక్టరువారికి 1947-వ సం॥ ఫిబ్రవరి 10-వ తేదీ లోగా సర్టిఫికేట్ల నకళ్లతో చేరవలెను.

స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరువారి యెదుట వారు కోరినప్పుడు స్వంత ఖర్చులతో హాజరగుటకు సిద్ధపడియుండవలెను.

(Sd) A. H. Southorn,
Collector, Vizagapatam

కావలెను

తిరుపతి మునిసిపాలిటి

చాందీరోడు, బజారువీధి ప్రికోటెడ్

నిప్పుతో వర్ఫెడ్ డ్రెస్సింగుచేయుటకు, ఇంజనీరింగు ఫరములనుండియు అనుభవముగల కంట్రాక్టరులనుండియు, సీలు చేయబడిన టెండరులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రూపాయలు 9200, రూ. 8900. టెండరులు దాఖలు చేయుటకు కడపటి తేదీ 22-2-47 తేదీ సాయంత్రము నాలుగుగంటలు. మునిసిపల్ ఆఫీసునుండి మిగతా వివరములను బడయవచ్చును. మునిసిపల్ ఖజానాలో సెట్టు 1-కి రూ. 2 చెల్లించి టెండరుఫారము, టెండరునోటీసు, స్పెసిఫికేషనులు పొందవచ్చును.

పి. సుందరరాజులునాయుడు,
కమిషనర్.

గోసాయి ఎక్జిమాయిల్

ఈ తైలం గోసాయిచిటికి, అనుభవసిద్ధము. ఎక్జిమాకు, తామరలకు, తలమీద, కాళ్లమీదనుండు లక్షణాలు పోకుండుట. దీర్ఘవర్మవ్యాధులకు గ్యారంటీగా బనిచేయును. 1 కాన్సు సీసా రూ 2/4.

శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదనిలయం,
ఆలూరు, అల్లూరిజిల్లా.

బియ్యం రేషనులో మార్పు

కొన్నిజిల్లాల్లో 12 ఔన్సులు తీసుకోవచ్చును

మదరాసు, ఫిబ్రవరి 1: ఫిబ్రవరి 2-వ తేదీనుండి విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, దక్షిణ కనరాజిల్లాలందు అల్లవాటుగా బియ్యమే వాడేవారు 12 ఔన్సులవరకు బియ్యము గాని, గోధుమలు, గోధుమలపదార్థములు, మొక్కజొన్నలు, లేక బార్లీ పిండిగాని 12 ఔన్సులకు మించకుండా కావలసినంత తీసుకోవచ్చును. బియ్యము ఔన్సులు కలిపి రెండూ వాడేవారు 4 ఔన్సులవరకు బియ్యము మిగతా 8 ఔన్సులు ఔన్సులు గోధుమలు మొక్కజొన్నలు తీసుకోవలసి యుండును. ఔన్సులనే వాడేవారు 2 ఔన్సుల బియ్యమును మిగతా 10 ఔన్సు తతిమ పదార్థాలు తీసుకోవలెను.

ఇతర జిల్లాలలోను చెన్నపట్టణంలోను గోధుమల నిలవలు ఎక్కువగా లేనందున ఉండేవరకును సప్లయిలు చక్కబడు వరకు నిలవచేసియుండవలసిన అవసరము ఉండుట వల్ల లేవటినుండి గోధుమలు దాని పదార్థాలు అలవాటుగా గోధుమలు రొట్టెలు వాడే వారికే ముఖ్యంగా యివ్వబడును. తతిమ వారు మొక్కజొన్నలు గాని ఔన్సులుగాని 2 ఔన్సులవరకు తీసుకోవచ్చును.

బిస్కట్టు రొట్టెలు మున్నగు పదార్థములు తయారు చేసేవారికిని భోజనము పెట్టని హోటళ్ళ వారికిని ప్రస్తుతం ఎక్కువగా యిస్తూ ఉండే 25% మొక్కజొన్నల అదనపుకోటాను యివ్వడం యికనిమీదట నుండి రద్దు చేయబడింది.

వేరుసెనగ ఎగుమతికి మరికొన్ని రోజుల వ్యవధి

మదరాసు, ఫిబ్రవరి 1: ప్రభుత్వ పెండర్లుబట్టి యితర రాష్ట్రాలకు వేరుసెనగ, వేరుసెనగనూనె కోటాను ఎగుమతిచేసేవారికి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు కాలవ్యవధిని పొడిగించడ మరుగని తెలుస్తున్నది.

పెక్స్‌టైల్ ఉద్యోగాల రద్దు

చెన్నపురి, జనవరి 31: మద్రాసు ప్రభుత్వపు పునర్నిర్మాణ కార్యక్రమాన్ననుసరించి కొన్ని టెక్స్‌టైల్ కంట్రోల్ అధికారాలు జిల్లాకలెక్టర్లకు ఇచ్చినందువల్ల జాయింటు ప్రొవిన్షియల్ టెక్స్‌టైల్ కమీషనరు, అసిస్టెంటు టెక్స్‌టైల్ కమీషనరు (రసాయనాల రంగము) టెక్స్‌టైల్ కమీషనరుయొక్క పెర్సనల్ అసిస్టెంటు ఉద్యోగాలు రద్దుచేయబడ్డాయి.

గుంటూరు వర్తకునికి 3 నెలలు కఠినశిక్ష

గుంటూరు, ఫిబ్రవరి 1: స్థానిక వర్తక ప్రముఖుడు శ్రీ అరవపల్లి వెంకట్రావుగారికి స్పెషలు మజిస్ట్రేటుగారు భారతదేశరక్షణచట్టం 81 (4) నిబంధనల ప్రకారం 3 మాసాలు కఠినశిక్ష విధించారు. తర్వాత సబ్‌డివిజనల్ మజిస్ట్రేటుగారు వెంకట్రావుగారిని జామీనుమీద విడుదల చేశారు. స్వ. వి.

పండరు

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 1947-48 సంవత్సరమునకు అనంతపురము జిల్లాబోర్డుకు కాకలసిన స్టేషనరీ సామానుల సీలు టెండర్లు 14-2-1947 తేది 3 గంటలలోపల పంపుకోవలెను. టెండర్ల ప్రకటన దరఖాస్తుపైన పంపబడును.

ఆర్. గెలెటి,
స్పెషల్ ఆఫీసర్,
అనంతపురము జిల్లాబోర్డు ఆఫీసు.

24-1-47.

సత్కాలక్షేపానికి

వారసత్వం (నాటికలు)
పట్టాభి వెంకటకృష్ణశర్మ .. రూ. 1--0-0
రాధ నవ్వింది (కథలు)
చందూరి .. 1--0-0
ప్రేమగ్ని-సుమిత్ర (నాటిక-కథ)
పారిస్ .. 1--0-0
సినీమాజ్వరం-కొండడు (స్క్రిప్టు)
గుడిపాటి వెంకటచలం .. 1--0-0
వారఁ-వారం (వ్యాసాలు)
త్రిరంగం శ్రీనివాసరావు .. 1--0-0
మారే లోకం (విజ్ఞానం)
వనజతరావు వెంకటరావు .. 1--0-0
భానుమూర్తి భార్య (బృహత్కథ)
చందూరి .. 0-12-0
ఉత్తరాలు (చింతాదీక్షితులుగారికి)
చలం .. 0-12-0

ప్రతిమా బుక్స్
2 Washermen Alley, G. T., MADRAS.

కరువు బోళ్లి

సుఖరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సకలదు. వివరములకు: యన్. మల్లారెడ్డి అండ్ కో., గోపాలపురం. తూర్పుగోదావరి (Via) తణుకు. M. S. M

ప్రధానివద్దకు రైతుల రాయబారం

కంట్రోల్సు విషయమై ఆక్షేపణ

మద్రాసు, ఫిబ్రవరి: 1. వేరుసెనగకాయ, ధాన్యం ధరల కంట్రోలు వలన రైతాంగానికి కల్గుచున్న బాధలు, వారికోరికలు, రేషను, కంట్రోలు వస్తువులు అందుబాటు గాక, పల్లెప్రజలు పడుతున్న కష్టాల గురించి ఉద్యోగస్తుల లంచగొండితనాన్ని గురించి ఒక దీర్ఘమైన మెమొరాండము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము; రాష్ట్రీయ వ్యవసాయ, పాడిపరిశ్రమ సంఘాలు, కిసాన్ కాంగ్రెసు, చేత జనవరి 30 వ తేదీన ప్రధాని ప్రకాశంగారికి సమర్పింపబడింది. దానిలోని కోరికలు గురించి స్వయంగా చర్చించుటకు యీ రోజు ఉదయం సుమారు ఒక వంద మంది రైతులు, ఆంధ్ర జిల్లాలలోని ప్రముఖ కిసాన్, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు శ్రీ ప్రకాశం పంతులుగారిని మాంటు రోడ్డులోని భవన అవరణ నెట్ల క్రింద కలుసుకొని చర్చించారు. శ్రీయుతులు గోగినేని లక్ష్మీనారాయణ, కందుల ఓబుల రెడ్డి, గొల్లపాటి వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, సుబ్బతాతరాజు, సి. బాలిరెడ్డి, స్వామి ప్రేమానంద్, జి. రామిరెడ్డి, బాచిన సుబ్బారావు; పి. బి. నాయుడు వగయిరా నాయకులు రాయబారంలో పాల్గొన్నారు.

మెమొరాండములో ధాన్యం, వేరుసెనగకాయ ధరలు స్వవ్యవసాయ దారులకు ఖర్చులు గిట్టుబాటు గాకుండా వుండేలాగున నిర్ణయించబడి మధ్యవర్తులకు హెచ్చులాభాలు చేకూర్చిపెట్టుతున్నవని, అందువలన రైతాంగములో విపరీతమైన అసంతృప్తి వ్యతిరేక ప్రభుత్వ కంట్రోలు విధానం యెడల ప్రబలి పోయిందని చెప్పబడింది. బొగ్గును, పుర్పత్తి కారులే పరాసరి గన్నుల నుండి తెప్పించుకొనే హక్కును కాంగ్రెసుప్రభుత్వం తొలిగించి మధ్యవర్తులైన ఏజెంట్లద్వారా కంపెనీలే చేయబడటాన్ని గర్హించారు. పరాసరి రైతులే బొగ్గు తెప్పించుకొనే హక్కును యివ్వాలని కోరారు. రేషను పాపులు 10 రోజులవరకు మూసివేయబడి కంట్రోలు వస్తువులు, పట్టాలు, యెరువులు వగైరా ఏవీగూడ ప్రజలకు అందుబాటుగాక గ్రామప్రజలు అనేకవిధాలుగా బాధలు పడుచున్నారని, బ్లాక్ మార్కెటు, ఉద్యోగస్తుల లంచగొండితనం పెరిగిపోతుండుటకు తమ హర్షమును తెలిపారు.

లోగడ యివ్వబడిన రెండవబోనసు పెట్టుధాన్యాలకిగూడ వర్తింప చేయకపోవడం గర్హించారు. వస్తువులు కంట్రోలు రద్దుకు సక్రమంగా ప్రజలకు సప్లయి చేయక పోవడం జరుగుతూవుండే దానికంటే అన్నిధాన్యాలకు, వ్యవసాయ పంటల మీద యితర వస్తువులమీదగూడ కంట్రోలు తొలగించి ప్రజలకష్టాలు తొలగించుట ప్రభుత్వ ధర్మమని, యిప్పటి విధానంవల్ల బ్లాకుమార్కెటు దాడుడు ఉద్యోగస్తులు మాత్రమే లాభంపొందుతూ వున్నారని యిది అంతమొందాలని ప్రధానిగారికి తెల్పారు.

జమీందారీలలో రైతాంగానికి, రెవెన్యూ, పోలీసు, ఉద్యోగులు పెట్టుతున్న బాధలు, చిక్కులగురించి, భూపతితిలేని వ్యవసాయకూలీలకు, సహకార పద్ధతిమీద పోరంబోకులు, ఫారెస్టు, రాంపేభూములను యిచ్చకాలం యివ్వకుండుటకు అసంతృప్తి ప్రకటించారు.

ధాన్యానికి రెండవరకం వడ్లబస్తాకు 13/-లు; ఒకటవరకం వడ్లకు బస్తా 1 కి రు 15/-లు ధరలు నిర్ణయించాలని; వేరుసెనగకాయ కంట్రోలును పూర్తిగా తొలిగించాలని కోరారు.

ప్రధాని సమాధానం

ప్రధాని ప్రకాశంగారు జవాబులో రైతుప్రతినిధులను, కాంగ్రెసుమిత్రులను కలుసుకోగల్గినందులకు సంతోషము వెలిబుచ్చారు. ధాన్య ధరల పెంపకాన్ని గురించి, వేరుసెనగ కంట్రోలు రద్దును గురించి రాష్ట్రకాంగ్రెసువారు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సమర్పించిన మెమొరాండములోని కోర్కెలను బలపర్చుతూ ధరల పెంపకానికి ఆగీరించవలసిందిగా భారతప్రభుత్వంవారికి మద్రాసుప్రభుత్వం నిన్ననే తంతి పంపించిందని; సెంట్రల్ ప్రభుత్వ సమాధానంకొరకు వేచియున్నామని రాయబారులకు జవాబు చెప్పారు. బొగ్గుసప్లయి రైతులకు పరాసరి జరిగేదివిషయంలో ప్రభుత్వ ఆర్డరులు పునరాలోచించి తగు పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ పైవిషయాలన్నీ ఆచార్య రంగారావుతోకూడ ఢిల్లీలో సంప్రదించానన్నారు.

జమీందారీలలోని రైతుల కష్టాల గురించి; క్రిమినల్ కేసులగురించి పెట్టబడిన డిఫెన్సుపెట్టే స్థానికఅధికారుల కాంగ్రెసువాదులు, రైతులు చెప్పినప్పటికి వారు లాభం కలుగచేయకపోతే తాను జోక్యం కలుగచేసుకొని ప్రభారక్షణకు పూనుకుంటానన్నారు. కమ్యూనిస్టు ప్రచారానికి ప్రజలు లొంగకుండావుండే పోలీసు దుండగీండ్రనగూడ బైటపెట్టాలని అందుకు కాంగ్రెసుకమిటీలు—ప్రజలు ప్రచారం చేస్తేనేగాని లాభంలేదని చెప్పారు.

ప్రభుత్వం చేస్తున్న లోటుపాట్లను కాంగ్రెస్ కమిటీలు ప్రజలు సరిదిద్దగలదని అందుకు తాను హర్షిస్తానని కూడ జవాబిచ్చారు. (స్వ. వి.)

కలకత్తాలో అల్లరుల విచారణ

గల్లీలలోకి వెళ్లవద్దని మిలిటరీకి ఉత్తరువు

కలకత్తా జనవరి 31: నేడు కలకత్తా అల్లరుల విచారణ సంఘమువారు ఇద్దరు పోలీసు ఆఫీసర్లు మరియు కమీషనర్లను యాక్సిడెంటులకు చెందిన లెఫ్టినెంట్ సి. ఎఫ్. ఎఫ్‌స్టాట్ అనే ఒక బ్రిటిష్ దళవాయిని విచారించి సాక్ష్యం నమోదుపోను చేసుకున్నారు. పైనజెప్పినఇద్దరుఆఫీసర్లు కమీషనర్లూ, లెఫ్టినెంటు స్టాట్టు అల్లరుల రోజుల్లో కలకత్తా ఉత్తర ప్రాంతంలో పనిచేశారు.

లెఫ్టినెంట్ స్కాట్ సాక్ష్యమిస్తూ, పెద్దపెద్ద వీధులలోనే గస్తీ తిరగ వలసిందిగా తనకు ఉత్తరువులు యివ్వబడినవనీ, 18 వ తేదీన తాను కారులో పర్యవేక్షణకై వెళ్ళినపుడు రోడ్డుమీద పీనుగలు చెత్త చెదారము కుప్పలు కుప్పలుగా పడి వుండడంవల్ల కొన్ని వీధులలో కారు నడపడానికి చాలాయాతనపడుతుందని లెఫ్టినెంట్ స్కాట్ అన్నాడు. విచారణ సంఘాధ్యక్షుడు వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ తాను 17 వ తేదీన రెండో పర్యాయం పర్యవేక్షణకు వెళ్ళినపుడు, రోడ్లమీద మొదటిసారి వెళ్ళినప్పుడుకంటె ఎక్కువ పీనుగులు కనిపించినవని, కొట్టి హత్యలు అప్పటికే ఏ మూలనో జరగుతున్నవనే దీన్నిబట్టి ఊహించుకోవలసి వస్తున్నదనీ, కాని వెనుక రక్షణన ఉన్న వీధులలో ఏమి జరగడం లేదని అప్పుడు అందరూ భావించారనీ, లెఫ్టినెంటు స్కాట్ అన్నాడు.

అధ్యక్షుడు: మిలిటరీ వారికి ఒకసారి కంటె రెండోసారి పీనుగులు ఎక్కువ కనిపించాయని తేలుతున్నది. కొట్టి, వీధులలో హత్యలు అప్పటికే పెద్ద ఎత్తున జరుగుతూనే ఉండేఉండాలి.

ఉత్తరపుర ప్రకారం తాను పెద్దవీధులలో మాత్రమే గస్తీ తిరిగానని, అయితే మిలిటరీ కొన్ని చిన్న వీధులలో కూడా ప్రవేశించక పోలేదనీ, సాక్షి అన్నాడు. మిలిటరీవారు ఈ ప్రాంతంలో మొత్తం మీద 14 రోజులు గస్తీ తిరిగారని సాక్షి చెప్పాడు. రావుసాహెబ్ పి. కె. ఘర్జీగారి క్రాసుపరీక్ష నేటితో ముగిసింది.

పూర్వం జరిగిన హర్తాళాలకు, ఆగస్టు 16 వ తేదీన జరిగిన హర్తాళానికి ఒక ముఖ్యమైన వ్యత్యాసం ఉన్నదనీ, అది ఏమంటే, వివిధవర్గాలకూ అంతకుపూర్వం హర్తాళాలు జరిగేవిషయమై ఎన్నడూ అభిప్రాయ భేదం రాలేదనీ, కాని ఈ పర్యాయం, ప్రభుత్వం 16 వ తేదీని సెలవుదినంగా ప్రకటించడం ఒకవర్గానికి బాగా అయిష్టం అయిందనీ, అయినా ఆగస్టు 16 వ తేదీన జరగనున్న హర్తాళంలో మామూలుగా జరిగే అల్లరికంటే ఎక్కువఅల్లరి జరుగుతుందని తాను ఊహించుకోలేక పోయినానని ఘర్జీగారు చెప్పారు.

పోలీసువారు వీధులలో అల్లరిమూకలను దూరంగా ఉంచవలసిరావడం, వారితో కలిసి అన్యాయంగా సరసపల్లాపాలాడడం మొదలెట్టారని ఫిర్యాదులు వచ్చినట్లు తనకు తెలియదనీ, 16 వ తేదీనుంచి 18 వ తేదీ వరకూ, తన కిందఉన్న పోలీసుబలం దుండగులను అరెస్టుచేయడానికీ, సోడాలు జరపడానికీ సందేహించినట్లు తనకు తెలియదనీ ఘర్జీ చెప్పాడు.

అల్లరులలో లూటీచేసినందుకు అరెస్టు అయిన ఒక నేరస్థుణ్ణి మళ్లీ ఆఫీసరు వచ్చి పోలీసు కాపాడి విడుదల చేసినట్లు రికార్డులో ఉంది; దీని తీరు చూపించగా, ఈ విషయం తనకు తెలియదనీ, ఆ నేరస్థుణ్ణి విడుదల చేసినట్లు తన కాఆఫీసరు చెప్పలేదనీ సాక్షి అన్నాడు.

దక్షిణాఫ్రికా ప్రతినిధులకు పాస్‌పోర్టు నిరాకరణ

జోహెనెస్‌బర్గ్, జనవరి 31: భారతదేశంలో త్వరలోనే జరగబోయే అఖిల ఆసియా మహాసభకు దక్షిణాఫ్రికానుంచి డా॥ జె. ఎం. దాదూగారు, డా॥ కె. ఎం. నాయకర్ గారు రాదలిచారు. కాని, దక్షిణాఫ్రికాప్రభుత్వం వీరికి పాస్‌పోర్టులు నిరాకరించింది.

ఈ రాత్రి ఇక్కడ సిటీహాలులో వీరికి వీడ్కోలు చెప్పడానికి బహిరంగ సమావేశం జరిగింది. పాస్‌పోర్టుల నిరాకరణ వృత్తాంతం బహిరంగ సమావేశంలోనే ప్రకటించారు.

"కష్టపడేవాడికే ఫలితం దక్కాలి"

అమిష్పరలో గాంధీజీ ఉపన్యాసం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

అమిష్పర (నవకాళి) ఫిబ్రవరి 1: ఈ రోజు ఉదయము సరిగా ఏడు గంటలన్నరకు గాంధీ మహాత్ముడు నబగ్రామములో బయలుదేరి ఆగ్నేయ దిక్కున సుమారు మూడు మయిళ్లు దెబ్బయిని మిషాలలో నడిచి అమిష్పర గ్రామము చేరినాడు. నబగ్రామమునుంచి మిష్పర గ్రామానికి వచ్చేదారిలో మూడుగ్రామాలు ఉన్నవి. దారిలో మొదటి పల్లెలో బనుమియా చౌకదార్ అనే ముస్లిము ఇంటిదగ్గిర గాంధీజీ ఆగినాడు. ఆ ఇంటివారు కానుకగా గాంధీజీకి అర్పించిన జారింజపండ్లను తాంబూలాన్ని అక్కడ ఉన్న పిల్లలకు పంచిపెట్టినాడు. ఆ తరువాత రెండో పల్లె అలియజ్ తంబూస్టరు అనే ముస్లిము యింటిదగ్గిర ఆగినాడు. అక్కడ కూడా గాంధీజీ తనకు యిచ్చిన జారింజపండ్లను పిల్లలకు పంచారము చేసినాడు. అమిష్పర గ్రామములో ఆయన జామినీ శాంతచట్టోపాధ్యాయులు యింట్లో మకాము చేసినాడు. ఆ యింటి అవరణములో ఒక దేవాలయము ఉంది. ఆ దేవాలయము ఏడువందల సంవత్సరాలనాడు కట్టినారు. ఆ అవరణలోకి గాంధీజీ వచ్చేవరికి అన్ని దిక్కులనుంచి స్త్రీలు "తలుల్ధ్వనిః" అలాపిస్తూ స్వాగతము చెప్పినారు. చుట్టుపక్కల గ్రామాలనుంచి అశేషముగా జనులువచ్చి ఆయన దర్శనము చేసినారు.

గాంధీజీ ఈరోజు ఉదయము నడిచి వచ్చేటప్పుడు యథాప్రకారము కర్ర సహాయము తోనే కాకుండా ఆబా గాంధి (కణూగాంధి భార్య) కుడిబుజము మీద దేహాన్ని మోపుచేసి నడిచినాడు. వెంట వస్తూఉన్న ఒకానొక డాక్టరుతో మానవ శరీర శాస్త్రాన్ని గురించిన్నీ ఆహార పదార్థాలను గురించిన్నీ చర్చించినాడు. తాను మానవ పరమాయుర్దాయము అయిన నూటయిరవై సంవత్సరాలూ జీవించ వలెనని సంకల్పించు కొన్నట్లున్నూ అందుకు ఏదయినా చిట్కాఉంటే చెప్పమనిన్నీ ఆ డాక్టరును గాంధీజీ అడిగినాడు. గాంధీజీ భుజిస్తూఉన్న అన్ని ఆహార పదార్థాల ఉపయుక్తానుపయుక్తాలను గురించి చర్చిస్తూ ఉన్న సమయములో గాంధీజీకి కలకత్తా వాతావరణము ఎక్కువ బలాన్ని యిస్తుందనిన్నీ అందువల్ల కలకత్తా వెళ్లవలసిందనిన్నీ ఆ డాక్టరు సలహా ఇచ్చినాడు. నవకాళి జిల్లాలో హిందూ ముస్లిములకు సఖ్యము ఏర్పడే టంక వరకున్నూ యీ ప్రాంతాల్లనుంచి మరే ప్రాంతానికిన్నీ పోదలచుకోనట్లు గాంధీజీ చెప్పినాడు.

"సత్ఫలసిద్ధికోసము దౌర్జన్యము చేయడము అనుచితము. భూస్వాములకు యివ్వవలసిన పాలను తగ్గించవలెనేవారు భూస్వాములను నిర్బంధించి దౌర్జన్యము చేయమని ప్రోత్సహించడము అక్రమము. అన్యాయము." అని గాంధీజీ నిన్నసాయంత్రము నబగ్రాము మిడిల్‌స్కూలులో జరిగినసభలో వేసిన ప్రశ్నలకు సమాధానము చెప్పినాడు.

బెంగాలులో కొన్ని ప్రాంతాలలో సాగుతూఉన్న లేవిగ ఉద్యమాన్ని గురించి గాంధీజీ అభిప్రాయాన్ని వివరించవలసిందని కృష్ణులు కోరినారు. అందుకు గాంధీజీ ఈ విధముగా చెప్పినాడు:

"భూమిలో పండించినపంటలో సగభాగాన్ని భూస్వాములకు చెల్లిస్తూవున్నట్లున్నూ ఇది చాలా ఎక్కువ కాబట్టి పండిన పంటలో మూడో భాగాన్ని మాత్రమే చెల్లించవలెనని ఒక ఉద్యమము బెంగాలులో కొన్నిప్రాంతాలలో సాగుతూఉన్నట్లు నేను తెలుసుకొన్నాను. ఈ ఉద్యమాన్ని ఆరంభించి ఎవరయినప్పటికిన్నీ వారిని నేను మెచ్చుకొంటూఉన్నాను. పండిన యావత్తుపంటా పాటుపడినవాడికే చెందవలెనని అభిప్రాయము. ఈ భూమిఅంతా భగవంతునిది. తతిభూమి నాది అనే హక్కు ఎవరికిన్నీ లేదు. ఈభూమిని స్వతంత్రముగా సాగుచేయనివాడికి పంటలో తనపాలు యింత అనేహక్కు ఉండడానికి వీలులేదు. పాటుపడి పండించినవాడే పంటనంతా అనుభవించవలెను. ఇది నా లక్ష్యము. అయితే ఈ లక్ష్యసిద్ధికోసము ఒకరిని నిర్బంధించరాదు, దౌర్జన్యము చేయరాదు. సక్రమమయిన పద్ధతులతో భూస్వాములను తగ్గించివేయవలెను. అందుకు ముందుగా ప్రజలు అందరూ ఈ లక్ష్యాన్ని అంగీకరించేట్లు చేయవలెను. ఇందుకు ఎంతో ఓర్పు ఉండవలెను. గమ్యాన్ని అనుసరించే మార్గముఉంటుంది అనే సూక్తిని నేను విశ్వసిస్తున్నాను. దష్టపద్ధతులు అవలంబించడమువల్ల అనేక సదుద్యమాలు భ్రష్టమఅయినవి. ఈ విషయాన్ని అందరూ గమనించవలెను."

నిన్న సాయంత్రమే ప్రార్థన సమావేశములో గాంధీజీని మరొక విషయములో ప్రశ్నించినారు.

పెద్ద పరిశ్రమలు

(1-వ పేజీ తరువాయి)

రించి, వివిధ పరిశ్రమలకు ముడిపదార్థాలను తగినవిధంగా కేటాయించాలి. ఈ పైన పేర్కొనిన విధం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని లోబడి వ్యవహరించే సౌష్టవమైన ఒక సంఘాన్ని నెలకొల్పడం అవసరమని యీ సలహాసంఘం అభిప్రాయపడుతోంది. ఈ సంఘం వీలైనంతవరకు రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోగూడదని, యే ప్రభుత్వ మంత్రి గూడా యిందులో సభ్యుడుగా ఉండగూడదని యీసంఘం సూచిస్తోంది. కాని అవుపరమైతే వివిధ విషయాలలో సలహా నిచ్చేందుకుగాను, తనకు సహాయపడేందుకుగాను అనుభవాన్ని గడించిన నిపుణులతో కూడుకొన్న కొన్ని సంఘాల నేర్పాటు చేయడానికి యితరుల సలహాను అర్థించవచ్చు. ఈకమీషను, శాస్త్రీయ సలహా సంఘ వ్యవహారాలతో నిరంతర సంబంధం కలిగి ఉండాలి. శాస్త్రీయ సలహాసంఘం నిర్వహించవలసిన నాటి లో, దేశంలో జరుగుతున్న శాస్త్రపరిశోధనను క్లుప్తంగా సమీక్షించి, పరిశోధనను యే యే మార్గాలలో అభివృద్ధిపరచాలో ప్రభుత్వానికి ఉపయుక్తమైన సలహాలు నివ్వడమే ప్రధానమైనదిగా యీసంఘం సూచించింది.

"దేశవ్యాప్తంగా అభివృద్ధిచెందే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని, ప్రధాన ముడి పదార్థాలను, వివిధ పరిశ్రమలను తగు విధంగా కేటాయించుటకు స్ట్రాటిజిక్ బోర్డును స్థాపించాలి. స్వదేశీయ వ్యవసాయాభివృద్ధి పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు, కార్మికులకు సౌఖ్యమైన ఒక సంఘాన్ని నెలకొల్పడం అవసరమని యీ సలహాసంఘం అభిప్రాయపడుతోంది. ఈ సంఘం వీలైనంతవరకు రాజకీయాలతో ప్రమేయం పెట్టుకోగూడదని, యే ప్రభుత్వ మంత్రి గూడా యిందులో సభ్యుడుగా ఉండగూడదని యీసంఘం సూచిస్తోంది. కాని అవుపరమైతే వివిధ విషయాలలో సలహా నిచ్చేందుకుగాను, తనకు సహాయపడేందుకుగాను అనుభవాన్ని గడించిన నిపుణులతో కూడుకొన్న కొన్ని సంఘాల నేర్పాటు చేయడానికి యితరుల సలహాను అర్థించవచ్చు. ఈకమీషను, శాస్త్రీయ సలహా సంఘ వ్యవహారాలతో నిరంతర సంబంధం కలిగి ఉండాలి. శాస్త్రీయ సలహాసంఘం నిర్వహించవలసిన నాటి లో, దేశంలో జరుగుతున్న శాస్త్రపరిశోధనను క్లుప్తంగా సమీక్షించి, పరిశోధనను యే యే మార్గాలలో అభివృద్ధిపరచాలో ప్రభుత్వానికి ఉపయుక్తమైన సలహాలు నివ్వడమే ప్రధానమైనదిగా యీసంఘం సూచించింది.

"దేశవ్యాప్తంగా అభివృద్ధిచెందే పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని, ప్రధాన ముడి పదార్థాలను, వివిధ పరిశ్రమలను తగు విధంగా కేటాయించుటకు స్ట్రాటిజిక్ బోర్డును స్థాపించాలి. స్వదేశీయ వ్యవసాయాభివృద్ధి పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు, కార్మికులకు సౌఖ్యమైన ఒక సంఘాన్ని నెలకొల్పడం అవసరం. రక్షణ పరిశ్రమలు, కాకా పరిశ్రమ వీటితోపాటు, బొగ్గు, నూనె గనులు, ఇనుము, ఉక్కు, మోటారు, మొదలగు కీలక పరిశ్రమలను, విమానాలు పెద్ద పడవలు మొదలైన జరిగే రవాణాను జాతీయం చేయడం ముఖ్యం.

భారజ పరిశ్రమను దేశీయులే నడపాలని, కాని వీటిపై ప్రభుత్వ ఆధిపత్యం ఉండాలి.

బొగ్గు ఉత్పత్తి అభివృద్ధి చేసే విషయం ప్రభుత్వం బాగా శ్రద్ధవహించాలని, యీ విషయంలో బొగ్గుగనుల కమిటీ నిచ్చిన సలహాను తగిన చర్య వెంటనే తీసుకోవాలి.

హిందూ పడుచులూ చేపలు పట్టేవాళ్లనూ యింకా ఇతర కర్మకారులను ముస్లిములు బహిష్కరించి నందువల్ల ఆయా కర్మకారులకు వృత్తులులేకుండాపోయినవి. ఇప్పుడు ఆ కర్మకారుల నందరినీ ఏమిచేయమని సలహాఇస్తారు" అనే ప్రశ్న. ఇందుకు గాంధీజీ ఈవిధముగా జవాబుచెప్పినాడు.

"ఆయా కర్మకారులను బహుకొద్ది మంది ముస్లిములే బహిష్కరించారు ఈ సందర్భములో చెప్పే విషయాలలో అతిశయోక్తి చాలాకూడదు.

ఈమూడిరి బహిష్కారాలు ఆచేరాలను నిలవవు. అయితే ఆయా వృత్తిదారులను బహిష్కరించినవారు ఆవృత్తిదారులు ఈదేశమునుంచి పోతార

ప్రజాదరణ పొందిన మా "టీరోజ్" సబ్బుల అనుకరణములను చూచి మోసపోకుడు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.
మదరాసు.

అనుమతి పొందిన మూలధనము ...	రూ	1,00,00,000
జారీచేసి, చందాచేయబడిన మూలధనము	రూ	71,10,900
చెల్లించిన మూలధనము	రూ	51,67,608
రిజర్వు నిధి	రూ	61,50,000
డిపాజిట్లు	రూ	17,38,00,000

బ్యాంకు కాల్ ఆప్షను క్రాంతీలు 8 నుండి 6 నెలలవరకు రు 10,000 అంతకు మించిన మొత్తములను, యిప్పుడు దిగువ పడ్డీ రేటు ప్రకారము అంగీకరించును.

3 నెలలు - సం॥ 2¼%
4 & 5 నెలలు - సం॥ 2½%
6 నెలలు - సం॥ 2¾%

1947 సెప్టెంబరు 30-వ తేదీ కిదవ యే డిపాజిట్టుకూడ నిలవయుండనీయబడదు.

(బోర్డు వారి అనుమతి)

ఎన్. గోపాల అయ్యర్,
సెక్రటరీ.



కన్నులపండువైన, పాలిషింగు, నేలవలెను పెద్దగా కొయ్యపనితనమును చిరకాలము మన్నగలిగి యాకర్షకమై యుండునట్లు చేయవలెను. అనగా మరి నమ్మకమైన ఫుల్ ప్రిజర్వేటివు వాడవలెను. నవి యుక్తము. కొయ్యను చెదలు మున్నగు వుదగుండనుండి "అదునా" కాపాడును. ఇది కొయ్యకు అంద మిచ్చును. పూత విచ్చిపోదు. అంతేకాకుండ ప్రతిపూతతో కొయ్య దీర్ఘకాలము మన్నును.

సోల్ ఏజంట్లు:
ఏ. కే. షా అండ్ కంపెనీ,
28, 29, యినినింగ్ బజార్ స్ట్రీట్,
మద్రాసు 3.

వెలరాడ్ అండ్ కంపెనీ, వైట్‌ఫీల్డువారి ప్రొడక్టు.

నూగూర్ తాలూకాను నైజాంలో కలపడం
ఏ మాత్రం పనికిరాదు

అంతగా అవసరమైతే ధనరూపంలోనే పరిహారం ఇవ్వవచ్చునని ప్రముఖుల ఆక్షేపణ

రామపాదసాగరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిజాం సంస్థానంలోని భూమి కొంత నీట మునుగుతుంది. ఆ నష్టానికి పరిహారంగా బ్రిటిష్ ప్రాంత ఏజెన్సీలోని నూగూరు తాలూకాను తన కివ్వవలసినదని నిజాం ప్రభుత్వం కోరుతున్నది. చెన్నరాష్ట్రప్రభుత్వ వ్యవసాయశాఖమంత్రి శ్రీ పూనపాటి జగన్నాథ కుమారస్వామిరాజాగారు గత మాసంలో ఏజెన్సీప్రాంతంలో పర్యటన చేసినసందర్భంలో, వారి వెంటనున్న 'ఆంధ్రపత్రిక' ప్రత్యేకవిలేఖరి నిజాంప్రభుత్వం కోరకమేరకు నూగూరు తాలూకాను వారి కివ్వడానికి ఏర్పాటులు జరుగుతున్నట్లు తెలుసుకొన్నాడు. ఆ సమాచారం జనవరి 16 వ తేదీ పత్రికలో ప్రచురించి వున్నాము.

ఈ విధంగా నూగూరు తాలూకాను నిజాము సంస్థానంలో కలపరాదనీ, అల్లా కలిపితే విశాలాంధ్రరాష్ట్ర నిర్మాణాశయానికి విఘాతం కలుగుతుందనీ, 3800 మంది ఆంధ్రులు నిజాం నిరంకుశ పరిపాలనకు లోనవుతారనీ, ఇది సహించరాదనీ, ఆంధ్రనాయకులూ, ప్రజానీకమూ ఈ 'బదిలీ' జరుగకుండా తగు ఆందోళనచేయాలనీ ఇరువురు విలేఖరులు వ్రాసిన అంశాలను ఇచ్చట ప్రచురించడమైనది. —సంపాదకుడు.

శ్రీ సత్తిరాజు రామచంద్రరావుగారు ఇట్లా వ్రాశారు:

రామపాద సాగరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నిజాము సంస్థానంలోని కొంతభూమి నీటి మయమై పోతుంది కనుక అందుకు ఏదో పరిహారం ఇవ్వడానికి అంగీకరించడమే పొరపాటు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను నిజాం సంస్థానంవారు పొందబోవడంలేదా? మరి పరిహార మెందుకూ? అందులోనూ స్థల రూపకమైన పరిహారం ఎంతకివ్వాలి? నూగూరు తాలూకాను పరిహారంగా ఇచ్చినందువల్ల 3800 మంది ఆంధ్రులు నిజాం నిరంకుశ పరిపాలనకు లోనవుతారు. ఇది సహించరానిది. ఇప్పుడు ఆ పరిపాలనలో వున్న ఆంధ్రులే ఎట్లా బాధపడతారో అని ఆందోళన పడుతుంటే కొత్తగా కొందరిని వారికి జత చేయడం ఘోరం. ప్రధాన పత్రికలు, పట్టాభి ప్రభృతులు ఈ విషయంలో గట్టిపట్టు పట్టి, ఒకవేళ పరిహారం ఇవ్వాం అనివార్యమే అయితే అది ధనరూపకంగానే ఇవ్వబడి పట్టూ, భూమి రూపకంగా కాకుండేట్లూ చూడాలి వీ రెవ్వరూ కూడా ఇంతవరకు ఈ విషయమై ఏమీ మాట్లాడకపోవడం శోచనీయం. ఆంధ్రమహాసభవారు కూడా ఇది గమనించినట్లే లేదు.

నూగూరు తాలూకా తూర్పుగోదావరిజిల్లాలోని ఏజెన్సీప్రాంతంలోవుంది. ఈ తాలూకాకు చినరుసు, సి. పి. రావ్ సరిహద్దున వున్న లోటేపెట్టగాడివరకూ అంతా తెలుగే మాట్లాడుతారు. ఈ తాలూకావారికి నిజాం నవాబు పరిపాలన లోకి పోవడం కుతరామూ ఇష్టంలేదు. చెన్నరాష్ట్ర ప్రభుత్వం ఓట్లద్వారా ప్రజాభిప్రాయం తెలుసుకొంటే ఈవిషయం విశదమౌతుంది. ప్రభుత్వం ప్రజాభీష్టం తెలుసుకోకుండానే ఈ తాలూకాను నిజాముకిచ్చివేస్తుందా?

ఆంధ్రప్రజానీకం ఈ విషయమై తమ ప్రాతికూల్యం వెల్లడిస్తూ తగు ఆందోళన చేయాలి. ఈ తాలూకా నిజాం సంస్థానంలో చేరిపోకుండా చూచుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఇట్లా వ్రాశారు.

నైజాంప్రభుత్వం తరఫున 1946 లో వ్యాపారరాయబారవర్గం వస్తు సామగ్రి కొనడంకంటె లండనువెళ్లినపుడు బెజవాడ-బందరురైలుమార్గం కావలెనన్నట్లు తెలిసింది. తర్వాత కాకినాడ కావలెనన్నదని వచ్చింది. అందుపై ఆంధ్రులు ప్రతిఘటించారు. ఆతర్వాత యిప్పటికీ వరంగల్ విశాఖపట్నం రైలుసంగతి ఆలోచనలో ఉన్నదని వింటున్నాం. ఇపుడు నూగూరు ప్రాంతం కోరుతున్నారు నిజాంవారు ఇది రామపాదసాగరప్రాజెక్టువల్ల మునిగి పోయేతరు ప్రాంతాలకు నష్టపరిహారం గానట.

ఈ నూగూరుతాలూకా 1906 లో మధ్యరాష్ట్రంనుండి మదరాసురాష్ట్రంలో కలిసింది. దీని జనసంఖ్య కొద్దిలేదు 3800. అయినా వైశాల్యంమాత్రం 366 చ రపు మైళ్లువుంది. ఈ తాలూకా ఖమ్మంకి సమీపంలో వుంది. నైఋతి సరిహద్దుతాలూకా గోదావరినదియే. పర్ణశాల ఆఖరి గ్రామం. ఈ గోదావరికి పడమరగా వరంగల్లుజిల్లా వున్నది తాలూకాకు ఈశాన్యాన బస్తరు సంస్థానంవుంది. ఉత్తరమున చాందాజిల్లా వుంది. అంటే ఈ తాలూకా చాందా జిల్లాకు దక్షిణాన గానూ, మధ్యభారతరాజధానికి ఉత్తరంగానూ ఉండి నిజాం బస్తరు సంస్థానములను విభజించివేసింది. అందువలన ఈ రెండు సంస్థానాలు కలుపవలెనంటే ఆవాడు జర్మనీకి డాన్జిగ్ కేవుకు మధ్య పోలెండు ఉన్నట్లువుంది. రేపు పేరులో పోలాండును హిట్లరు కాజేయదలంచినట్లు రామపాదసాగరు పేరుతో దీన్ని నిజాంకాజేయజూస్తున్నాడు.

నిజాం, రామపాదసాగర ప్రాజెక్టుకు అడ్డు తగలడంలోగల అంతరార్థం తన భూమి మునుగుకుండా కాపాడుకోవడం. దీనిలో ఇంగ్లీషుపన్ను, పెట్టుబడి పన్నువున్నవి. వరంగలు జిల్లాలో ఉత్తరంగా గోదావరి ప్రవహిస్తున్నది. ఈ గోదావరికి అడ్డకట్టకట్టి, అనుబంధ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయించి, ప్రాజెక్టు నిర్మించి, గుడ్డలవరిక్రమ, నీటిమంటు కాగితం, వివిధవాడక వస్తువుల పరిక్రమలు, వీటితో ఆయుధాగారం తయారు చేయవలెనని 40 కోట్ల, రూపాయల పెట్టుబడితో ఆధునిక మాంచెస్టరు నిర్మిస్తామని నైజాం చేసిన ప్రకటనలు అందరికీ తెలిసినవే. అక్కడ అవిధంగా పరిక్రమలు పెట్టేటందుకు ఏ ఆంధ్రుడూ దిగులు పడడు; సంతోషిస్తాడుకూడా. కాని, దీని వంతటిని దోచు మహమ్మద్, మరి కొందరు మహమ్మదీయ కోటీశ్వరుల హస్తగతంచేసి, వీదజనాన్ని తక్కువ జీతాలిచ్చి దోపిడిచేయవలెనను కుతంత్రంతోను, ఈ పరిక్రమప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ఫలితంగా వచ్చే వైశాల్యాన్ని, ప్రజాపుద్యమాలను హిందూమహమ్మదీయ కక్షులపేర ప్రజానీకాన్ని అణచవలెనని, అందుకు బలంగా ఇంగ్లాండు సామ్రాజ్యవాదులసైన్యాన్ని మేపడానికి, పెట్టుబడుల నిలుపుకొనుటకు బడంబడికలు జరిగినవి.

అయితే యీ కుట్రకు యీ నూగూరు తాలూకాకు సంబంధమేమనవచ్చు. నూగూరుతాలూకాకు ఈశాన్యాన బస్తరు సంస్థానముంది. బస్తరు సంస్థానం దక్షిణ భాగంలో అధికంగా ఆంధ్రులున్నారు. బస్తరు సంస్థానంలో ఇనుము, బొగ్గు, అల్యూమినం, సం మున్నగు విలువ గల ఖనిజ సంపదలున్నవి. ఈ సంస్థానంలో ప్రజానీకం ఎక్కువభాగం ఆదివాసులు అభివృద్ధిలేదు.

అందుచే ప్రపంచ ధనికులలో ప్రథముడు నిజాం సంస్థానాధిపతి-ఈ ఖనిజ సంపద వంతటిని 50 సంవత్సరాలకు కుత్తుకు తీసుకున్నాడు. ఈ ఖనిజ సంపదను క్రయించి యీ అనూహ్యపు ప్రజానీకాన్ని దోచి, ఆ ముడి పదార్థాలన్ని తీయించి, కరీంనగరం జిల్లాలోని ఆ గ్రామాలను వస్తూత్పత్తితో దోచుటకు మోసుకొని పోవలెనంటే ఈ బ్రిటిష్‌రాష్ట్ర సరిహద్దు అడ్డంగా వుంది. అందువలన దీనిని కబళించితే, ఇపుడు చేసే దోపిడీకాక, నిజాం ప్రాంతంలోని, బస్తరు ప్రాంతంలోని ప్రజానీకపు కష్టాన్ని దోచుకోవడమే కాకుండా, ఈ నూగూరు తాలూకాలోనున్న కొలబొగ్గు, ఇతర ఖనిజ సంపదకూడా కాజేసి దోచుకొనవచ్చు ప్రజాస్వామ్యం కోరకుండా బస్తరును కూడా ఆణచటానికి తన సైన్యాలు, బ్రిటిషు సైన్యాలను నడపవచ్చు. పరిక్రమలు పెరిగితే నిరక్షరాస్యులనీ, బ్రిటిష్ అండకు ఖ్యాతిగన్న నిజాం పాలన విచ్చల విడిగా సాగవచ్చు. చాందా జిల్లా ఆంధ్రులకు, చెన్నపురి ఆంధ్రులకు మధ్య భౌతిక బంధ విస్తుంది. వరంగల్, బస్తరు, నూగూరు ఆంధ్రులను కలిపి దోపిడీ చేయవచ్చు. ఇది ఐక్య ఆంధ్రోద్యమానికి దెబ్బ; ఆంధ్ర జీవితానికే గొడ్డలి పెట్టు.

నూగూరు తాలూకా ఏజెన్సీ ప్రాంతం దీని తాలవ గ్రామాలు స్వంత అధికార [illegible] ఇది కొత్త [illegible]

మిగిలిపోయిందిన ప్రాంతం కాపున మంత్రు [illegible] ఇక్కడి అధికారాలున్న వి. ఇవటినుండి కాపవనళకు పట్టుకొన్నారు బడ్డారు. పిరీనష్టం గుర్తించాలి. ఈ విషయంలో ఆంధ్రులు తీవ్రంగా ఆలోచించాలి. ఇకాదు కాకినాడ, బందరు ప్రాంతాలను నిజాం ఆశించాడని తెలియగానే ఎదుర్కొన్న ఆంధ్రజాతి ఈవాడు కూడా ఈ దుర్గతిను ఎదుర్కొనవాలి. నూగూరు తాలూకాలో ప్రాంతం నైజాంకి ఇందువలన తప్పి యిచ్చుటకు ఏర్పాట్లు జరుగుతున్నవని 'ఆంధ్రపత్రిక' ద్వారా వెల్లడి అయింది. అంతా అయిన తర్వాత చేసేదేమి? కాబట్టి పూర్తి యూకు పాత్రికేయులు ఈ విషయమై తీవ్రంగా జాగ్రత్త పడాలి. బ్రిటీషు పెట్టుబడిదారులు క్రొత్త ప్లానులతో సంస్థానాలలో తిష్ఠవేస్తున్నారన్న సంగతి కిదోక ఉదాహరణ హిందూ ముస్లిం కక్షులపేర ప్రజానీకంపై దోపిడీ సాగించడానికి, ప్రజాఉద్యమాలను విచ్ఛిన్నం చేయడానికి, విశాలాంధ్ర ఆశయాన్ని విఘాతపరచడానికి జరుపుతున్న ఈ కుట్రను ప్రతి ఆంధ్రుడు, ప్రతిస్వాతంత్ర్య ప్రియుడు ఎదుర్కొనవాలి.

మదరాసు రేడియో

ఫిబ్రవరి 4 మంగళవారము

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 రికార్డులు 8-0 ఆంగ్లమునవార్తలు 8-15 టాకీరికార్డులు 8-30 టి. ఆర్ విగ్ ఘులు (క్లారినెట్) మ॥ 1 0 మహిళామండలి 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 రికార్డులు 2-15 హైస్కూళ్ళకై ఆంగ్లములో ప్రసారం. 2-45 రికార్డులు సా॥ 4 0 ఎలిమెంటరీస్కూలుపిల్లలకై తెలుగులో ప్రసారం 5-30 ఘటసాల వెంకటేశ్వరరావు 6-0 ఆంగ్లమునవార్తలు. 6-20 మాయవరం వైద్యనాథకి 7-15 రికార్డులు 7-45 రుచిరాపల్లిలో వలె. మాయవరం గోవిందరాజపిళ్ళ (ఫిడేలు) 9-0 ఆంగ్లమునవార్తలు 9.15 వ్యాయామక్రీడల విమర్శ (జి. పార్థసారథి) 9-40 రమణీనాటకం. రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-10; మ॥ 2-5; సా॥ 7-15 తెలుగులోవార్తలు. సా॥ 6-30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం 7-30 మిలాడీన వి. గూర్చి తెలుగులో ప్రసంగం 9-30 రికార్డులు.



మరియు నేను చిట్లాటాడువారు వారికి సులభముగాను మరియుపయోగపడుగాను వుండు పటువంటి చిట్లపేకలు కావలెను అందువలన నేను ఎల్లప్పుడును యునైటెడ్ చిట్లపేకలను కోరెదను

41 రకములుండుట వాటి ఒక్కటికి రూ. 9-8-0 మంది రూ 1-8-0 వరకుమదరాసులో మియోక్క లోకల్ ఏజంటుని సంప్రదించండి

తయారుచేయువారు
యునైటెడ్ ప్లేయింగ్ కార్డు కంపెనీ
84, దక్షిణ చిత్తరవీధి మద్రాసు 3

ప్రకటన

మెసర్స్ సిండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్ వారి ఎస్. ఎస్. ఇంగిల్ స్టన్, విశాఖపట్టణము నుండి రంగూనకు 1947 ఫిబ్రవరి 12-వ తేదీ గాని ఆ ప్రాంతమున గాని బయలుదేరును. ఇందులో మొదటి తరగతి, రెండవ తరగతి డెక్, ప్రయాణీకులు ప్రయాణించవచ్చును.

రంగూనకు వెళ్లదలచిన ప్రయాణీకులు, విశాఖపట్టణములోని ప్రాపెర్టీ ఆఫ్ ఎమిగ్రంట్సువారి యొద్దట దరిక్షకు పోజరు కావలయును. బర్మాకు వెళ్లుటకు అతని యధికారమును పొందిన రికే టికెట్లు యివ్వబడును.

ప్రయాణపు రేట్లు

	భోజనముతో.	భోజనము లేకుండ.
మొదటి తరగతి	రు 188/-	రు. 160/-
రెండవ తరగతి	రు. 126/-	రు. 112/-
డెక్ తరగతి	...	రు. 28/-

మిగతా వివరములకు, బుకింగులకు, వెంటనే దిగువ అడ్రసువద్ద కనుగొనవచ్చును.

మెసర్సు ఏ వి. భానోజి రావు, గరుడ పట్టాభి రామయ్య అండ్ కంపెనీ, ఏజంట్లు: సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్,
హార్బర్ మెయిన్ గేటు వద్ద, విశాఖపట్టణము.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారిసన్స్
రాజమండ్రి (M.S.M.RY)

మా 250 రకముల శాస్త్రీయౌషధములును
మా అనుభూతమందులనుమా గ్రంథములనుమా వద్దను
మా ఏజంట్లుఅందరివద్దను ఎల్లప్పుడుసిద్ధముగనుండును

N.B:- మాకుఆంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలుకలవు.

మంచి క్షౌరము
గిలెట్ మీద ఆధారపడియుండును.

- ఎక్కువైన బలము: [illegible] గిలెట్ బ్లేడ్లు మిక్కిలి జాగ్రత్తతో చేయబడినవి.
- ఎక్కువ పదును: పదును పెట్టుటకు వీలైనంతలో గిలెట్ అంచులు పదునుగలిగియున్నవి.
- ఎక్కువ రక్షణ: ప్రతి బ్లేడు క్రొవ్వు పట్టకుండుటకు జాగ్రతచేయబడినది. పదునైన బ్లేడు అంచు, చేతిలో తాకకుండ [illegible] కాగితపు [illegible] లో ఉంచబడినవి.

నేడే ఒక ప్యాకెట్ బ్లూజిలెట్ బ్లేడులను కొనుడు.

మిక్కిలి ఉల్లాసముగా నుండును

Cremaffin

క్రెమాఫిన్ పారాఫిన్ ప్రయోగ చేసిన మెగ్నీషియా మిల్క్ మీగడంటి యమ్మును. ఇది మలబద్ధకము, అతీర్ణము, ఆమ్లము మున్నగు వానిని సరిచేసి, ప్రేగులను శుభ్రపరచును. పిల్లలకు యిష్టముగా నుండును.

మీ కొట్టువద్ద గాని డీలరువద్ద గాని లభించును.

Distributed in India by:

BOOTS PURE DRUG CO. (INDIA) LTD.

86/47

1947 లో మీ అదృష్టము

మీరు ఎక్కడ ఎంపిక్సరినులోగా బాటిల్ల ఉత్పత్తి సమాచారాలను అని కానున్న సమయంలో కంటే ముందే కొనుగోలు చేసినట్లయితే చేకి కల కార్యమిదే మీయొక్క అదృష్టం, ఏదోక పుష్పుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న తన్నిండు నెలలలో ఎటిగ లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభిమవుతుంది? రూపాయలు ఎట్లా పొదుపుకుతవి, కుటుంబ స్థితి ఎప్పుడు పొరుపుకుంది, నౌకరీలో అభివృద్ధి, పదోన్నతులు పొందుతాయా, ఆరోగ్యం, ఆయుర్వృద్ధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమా, పెండ్లి కుదిరి, సంతానం లేక అస్తి వలని సుఖము, ఎవరితోనైనా గ్రాత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవనరంగానైనా ధనప్రాప్తి పొందదైన నిమిత్తమా మీ కార్యార్థ పరిచయాలు లాగాయతూ కల సంవత్సరంలోపల ఇష్టమైనవానికి నివరంగా అవగా మాస్త్రమముగా సర్వ ఫలమును వ్రాసి కేవలం ఒక్కసారి పాయాలు పి. పి. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేగ, దూరదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అంగుళాల పేర్కొన్నట్లయితే తప్పించుకోలేచ్చును. ఒక్కసారి పరీక్షవలసినదే తెలుస్తుంది. మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివారమైనప్పటికీ, ఇది తప్పని బుద్ధిపుచేస్తే ఇచ్చివేసిన డబ్బు వాపసుచేస్తాం. 2 (2-81)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.



పుష్టికను

ఉల్లాసమునకును

ప్రాతఃకాలమును ఒక కప్పు
వేడి కాఫీతో ప్రారంభించుడు. రాత్రి
బడలికను తీసివేసి మీ దిన చర్యకు ఎంతోడ్పడును.
మరల రోజారంభమున యింకొక కప్పు కాఫీ అలసిన అవయవములకు
కొత్త జీవము కల్పించును. కాఫీ, బలమునకు ఉత్సాహ
మునకు. అందులో నస్సాస్ కాఫీ అంటే
- రెండింతల గుణము. -

నస్సాస్ కాఫీకోసమే
నిర్మించబడినది. రుచి
గుణములో మేటి -
అయినటువంటిది.

నస్సాస్

యిండియా ఉత్పత్తులలో ఉత్తమమైనది

ఉచితము **ఉచితము**



ఆటోమాటిక్
ఆరుగుళ్ల పిస్తోలు
లైసెన్సు అవసరం లేదు.

జాతరలు, పండుగలు, అపాయ సమయములో దొంగలను భయపెట్టటానికి మంచి పువయోగకరము. ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును. నిజమైన రివాల్వరువలె వుంటుంది సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు. 8/- ఒక డజన్ గుండ్లు (అలాంటివి) ఉచితము. అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ ఆర్డర్ నెం. 666 రు, రు 10/-అదనము రు 1/2/-లు. ప్రతిఆర్డరుతో రివాల్వరు నూనెబుడ్డి ఉచితము. నచ్చకపోతే ఖరీదు వాపసు. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి. 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A. P. M.) P B 61 (LAHORE)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras

బ్రిటన్ మనకు ఇవ్వతలిచిన స్టర్లింగ్ నిల్వలను గురించి భారత ప్రభుత్వంతో సంప్రదించడానికి ఢిల్లీకి వచ్చిన బ్రిటిష్ ప్రతినిధివర్గం

'చేనేత మజూరీలను నిర్ణయించకూడదు'

ప్రభుత్వానికి రాష్ట్రచేనేత కారుల హెచ్చరిక

బెల్లారి, జనవరి 28: చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు ప్రతినిధుల ప్రత్యేక మహాసభ యిచ్చట యీ నెల 25, 26 తేదీలలో శ్రీ దామర్ల రమాకాంతరావుగారి అధ్యక్షతను జరిగింది. రాష్ట్రము అన్ని ప్రాంతాలనుండి 700 మంది ప్రతినిధులు వచ్చారు.

చేనేత మజూరీలను నిర్ణయించడం ద్వారా బట్టల ధరను కంట్రోలు చేయుటను గూర్చి ప్రభుత్వమువారు యిటీవల చేసిన వుత్తర్వులను పమ్రముగా చర్చించి, చేనేత కాంగ్రెసు కర్తవ్యమును నిర్ణయించుకొనుటకే యీ మహాసభ ఏర్పాటయినదనీ, యీ సందర్భములో ప్రతినిధులు జాగ్రత్తగా ప్రభుత్వమువారి వుత్తరువులను పరిశీలించి తగు వుత్తమ నిర్ణయము చేయాలని శ్రీ రమాకాంత రావుగారు ప్రతినిధులను హెచ్చరించారు.

రాష్ట్రచేనేత కాంగ్రెసు కార్యదర్శి, వారు తయారుచేసిన తీర్మానమును శ్రీ త్రగడకోటయ్యగారు మహాసభలో ప్రతిపాదించారు. శ్రీ యినుమర్తి వీరభద్రుడు వుగారు బలపరచారు ఈ తీర్మానముపై చర్చలలో 85 మంది ప్రతినిధులు మాట్లాడారు. తీర్మానము ఏకగ్రీవముగా ఆంగీకరించబడింది.

మహాసభికై చక్కని ఏర్పాట్లుచేసిన నెల్లూరుజిల్లా చేనేత కాంగ్రెసు వాలంటీరులు శ్రీయుతులు టి. రామకృష్ణ, యం. వెంకటప్ప, టి. రంగయ్యగార్లను అభినందిస్తూ వ్యయప్రయాసలకోర్చి మహాసభకు తెచ్చిన ప్రతినిధులకు కృతజ్ఞతను తెలియచేస్తూ శ్రీ త్రగడకోటయ్యగారు మాట్లాడారు.

తీర్మానము

చేనేతబట్టల ధరలను కంట్రోలు చేయుటనుగూర్చి ప్రభుత్వమువారు వారి విధానాన్ని వివరించుచు, ప్రకటన చేసిన నెం 4696 రు గల జి. ఓ. ను ఈ మహాసభవారు చర్చించడమైనది.

సదరు జి. ఓ. రెండవ పేరాలో వివరించినటులు చేనేత పారిశ్రామికుల లందుని చేనేత సహకార సంఘాలలో చేర్చి తద్వారా చేనేతవస్త్రముల ధరను తగ్గించవలయునని చేసిన నిర్ణయమునకు యీ మహాసభవారు ఆమోదిస్తున్నారు. అట్టి సంఘములు ఘనూరు 6 మాసములలో రాష్ట్రమంతట యేర్పడి పనిచేయవలెనని యీ మహాసభవారి ఉద్దేశం.

ఈ సంఘము లేర్పడులోపల చేనేత బట్టలధరలను కంట్రోలు చేయుటకుగాను జి. ఓ. మూడవ పేరాలో వివరించిన యేర్పాట్లు అనగా మజూరి నిర్ణయసంఘాలను యేర్పాటుచేసి మజూరీలను నిర్ణయించుట, స్టాంపింగు ఇన్ స్పెక్టర్లను నియమించుట, చిల్లరధరలను నిర్ణయించుట మొదలైనవి అవసరమనీ, చేనేత పారిశ్రామికులకు బాధాకరమైనదనీ యీ సభవారి నిశ్చితాభిప్రాయము. ప్రభుత్వమువారు తలపెట్టిన విధానములను లంచగొండితనము, అవినీతి హెచ్చగును. పరిశ్రమ క్షీణించును. కనుక శాశ్వతాత్మకపు ఏర్పాట్లను వెంటనే నిలుపుదలచేసి చేనేత సహకార సంఘములను యేర్పాటుచేయుటకు పూనుకొనవలెనని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

ప్రభుత్వమువారు పారిశ్రామికుల అభిప్రాయమునకు విరుద్ధముగా శాశ్వతాత్మకపు కంట్రోలు యేర్పాట్లను ప్రవేశపెట్టదలచినచో పారిశ్రామికులు తమ శాసనము తప్పించుకొనుటకుగాను సహాయనిరాకరణము చేయవలసివచ్చునని యీ సభవారు ప్రభుత్వమువారిని హెచ్చరించుచున్నారు

ఈ తీర్మానమును అమలుపరిచుటకు రాష్ట్ర చేనేతకాంగ్రెస్ కార్యవర్గము వారికి యీసభవారు అధికారమిచ్చుచున్నారు.

ఒరిస్సా సరిహద్దు: ఆంధ్రకాంగ్రెస్ కర్తవ్యం

సి. వామనమూర్తిగారి ప్రకటన

చికాకోల్, జనవరి 26: రాష్ట్రీయ ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. వామనమూర్తిగారు ఒరిస్సా ఆంధ్ర సరిహద్దులలోన ప్రస్తుతపు ఆంధ్రప్రాంతాల విషయమై యీలా ప్రకటిస్తున్నారు.

ఈ మధ్యను మద్రాసు ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో ఓడ్ర జాయకులు కొందరు తీవ్రమైన ప్రచారమును చేసి ప్రాంతీయ వాసులైన కొండవారిలో ఆంధ్రుయడ ఒకవిధమైన విముఖత, నిరసనభావాలు కలగునట్లు చేయుచున్నారు. జయపురం మహారాజుగారికి విన్నపాలు కట్టబడ్డనియు, ఆయన ఆంధ్రుల పక్షపాతియనియు, ఉత్తరవిశాఖ అంతయు రాబోవు భాషా ప్రయుక్త రాష్ట్రవిధజనలో ఒరిస్సా రాష్ట్రములో చేరగలదనియు వీరు బలముగా ప్రచారము చేయుచున్నారు.

ఆంధ్రనాయకులు యెవరును యీ సమస్యమై తగుశ్రద్ధ యింతవరకు తీసుకొనకుండుట శోచనీయము.

ఒరిస్సా రాష్ట్రములోవున్న ఆంధ్రులకు ఘోరమైన అన్యాయములు జరగడమే గాక ఆంధ్రరాష్ట్రములోని మరికొన్ని ప్రాంతాలు ఒరిస్సా రాష్ట్రములో చేరినచో కండ్లను నీరువిడుచుని యాంధ్రులుందురు. ఈ విషయమై తీవ్రమైన ప్రచారము సరిహద్దు ప్రాంతాలలో చాలా అవసరం.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారు యీ సమస్యను రాష్ట్రప్రాప్తికై తీవ్రమైన ఆందోళన చేయుటయేగాక వరరాష్ట్రాలలో వాసముచేసే ఆంధ్రుల విషయమునకూడా పాటుపడినారు. ఈ విషయమైకూడా తన శ్రద్ధవహించి ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు వారు తమప్రచారకులను పంపి ప్రచారము చేయించియు, చేసియు యీ ప్రాంతములు అన్యాక్రాంతము కాకుండ తీవ్రమైనకృషి చేయుటవసరము. స్వ. వి.

కడుతున్న భవనం కూలి ఇద్దరి మరణం

9 మందికి గాయాలు

బాపట్ల, జనవరి 29: ప్రభుత్వవ్యవసాయకళాశాలనిమిత్తం కడుతున్న ఒక భవనం పూర్తిగా కూలిపోయినందున, అసమయంలో పనిచేస్తున్న 11 మంది కూలీలు ప్రమాదానికి గురియయారు. వీరిలో పత్తిరాజు, భోగిరాజు అనే ఇద్దరు అవరణలోనే మరణించారు. మిగతా 9 మందికి బలమయిన గాయాలు తగిలాయి. కొందరు ప్రాణాపాయస్థితిలో వున్నారని తెలిసింది.

ఈ కూలీలు కాకినాడ ఆయిల్ రేటెడ్ ఇంజనీరింగు కండిషనింగు కంపెనీవారికి చెందినవారు. (స్వ వి)

అనకాపల్లినుంచి బెల్లం ఎగుమతి

అనకాపల్లి, జనవరి 30: అనకాపల్లి ప్రాంతంనుంచి రాజధాని కంటికి బెల్లం ఎగుమతి చేయడానికి ప్రభుత్వమువారు అవకాశం కల్పించారు. జనవరి 18 వ తేదీన జారీఅయిన బెల్లం విక్రయపు నిషేధపు టుత్తర్వులోని 6 వ క్లాజు ఈ అవకాశం తప్పకుండా చేసింది. ఆమీదట అనకాపల్లి వర్తకసంఘంవారు ఆ ఉత్తరువుల్ల కలుగుతున్న ఇబ్బందులు తెలుపుతూ ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించబడింది. దాని మీదట ప్రభుత్వంవారు విశాఖపట్నం జిల్లాలో బెల్లంపండించే 6 తాలూకాలకూ ఆ 6-వ క్లాజు వర్తించదని నిర్ణయించారు.

వేములపల్లి ఆంజనేయులుగారి అనారోగ్యం

కమ్యూనిస్టుపార్టీకి చెందిన వేములపల్లి ఆంజనేయులుగారిని పేరూరు తీసుకుపోతుండగా జారీలో జబ్బు యెక్కువయినందువల్ల గూడూరు ఆసుపత్రిలో చేర్చారు.

ప్రకటన

ఇందువలన అందరికి తెలియచేయడమేమనగా: చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా పాకాల ఫిర్కా పెద్దనమాపురము మదురా చిగరపల్లె అనే సాప్పాపాళ్ళయూరిలో నుండు నా పినతండ్రి అయిన సాప్పా వెంకట్రప్పనాయుడుగారికి సంతానము లేదు. నన్ను దత్తు తీసుకొన్నాడు. దత్తు రికార్డు యున్నది. నా పినతండ్రి వృద్ధుడుగా యుండుటవల్ల నన్ను, చదువుకొనుటకుగా యుండుటవల్ల నన్ను, యితరులు అతనిని మోసగించి సదరు సొత్తులను పరాధీనము చేయుటకు ప్రయత్నము చేయునట్లు తెలియుచున్నది. అతని సంబంధిత సొత్తులను నాకు సంబంధించినవి గాన అతనివల్ల యెవ్వరైనా విక్రయములు, అడమానములు వగైరాలు యేవి గాని చేసికొనినయెడల అవి చెల్లనేరవు.

సొప్పా వెంకట్రామానాయుడు,
పాకాల.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నువ్వుల నూనె సప్లై చేయుటకు టెండరు

1947 మార్చి, ఏప్రిల్ మాసములలో 350 టన్నుల నువ్వుల నూనె సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను సీలు చేసి, కవరుమీద "GS/OR/86/XII of January 1947" అని వ్రాసి పంపవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. మద్రాసు, పార్కు టౌన్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద కాపీకి రు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణీయార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావత్తు రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు పే-మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే ఆఫీషియల్ రసీదును చూపించి, దినపంతకముదారుని ఆఫీసులో టెండరు ఫారము, సరుకు సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలు పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. టెండరు ఫారము ఖరీదు వాపసు చేయబడదు.

పూర్తిచేసిన టెండర్లను తీసుకొను ఆఖరు తేదీ 17-2-47 సాయంత్రము 3 గంటలు.

Madras 2-2-47) Dy. GENERAL MANAGER, (Grain Shops,)

మహాశివరాత్రి - శ్రీశైలం

మహాశివరాత్రికి సంధ్యాలమీదుగా శ్రీశైలం, మహానంది పోవు యాత్రికులు వారి ఊళ్లల్లో కలరా సూదిమందు వేయించుకొని, సర్టిఫికెట్లు పొందవలయును. అట్లు సర్టిఫికెట్లు పొందిచూపని వారికి సంధ్యాలలో పరల నూనిమందు వేయబడును.

హెల్తు ఆఫీసర్,
సంధ్యాల మునిసిపాలిటీ, సంధ్యాల.

దగ్గవద్దు దగ్గితే
గిమాల్టు
సిరప్పును
వాడవద్దు

ఆరోగ్యసుధ
సమస్త మేహ సిగసంబంధమైన వ్యాధులకు
తులము 1కి రు 6-0-0 లు

స్త్రీ సుధ
స్త్రీలయొక్క సమస్త వ్యాధులకు
తులము 1కి రు 4-0-0 లు

బాల సుధ
బాలుర యొక్క సమస్త వ్యాధులకు
50 మాత్రలు రు 1-0-0

డాక్టర్, శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి & సన్సు.
రాజమండ్రి (M.S.M.R.Y.)

ఫేమస్ పిక్చర్సువారి ప్రథమ చిత్రము

నర్గిస్

నటీనటులు: నర్గిస్, రహ్మాన్, బేబీ తబాసమ్.
దర్శకుడు: డి. డి. కాశ్యప.

తీతమునుండి పృథ్వీరాజ్ కపూర్ చిత్రించి గమ్మత్తుబడిన మనోజ్ఞ శృంగారరస ఘట్టము.

ఫిబ్రవరి 1 వ తేదీ నుండి కాకినాడలోని సినిమా థియేటర్లో మద్రాసు, ఆదోని, మచిలీపట్టణము, రాజమహేంద్రవరములలో త్వరలోను విడుదల యగును.

వివరాలకు:
ఫేమస్ పిక్చర్స్, బెంగుళూరు సిటీ.

టెలిగ్రామ్:-FAMOUSFILM. ఫోను:-2618.

త్వరలో వచ్చుచున్నది!
శ్రీ శారదా ప్రొడక్షన్సువారి

"పల్నాటి యుద్ధం"

(తెలుగు)

* కన్నాంబ * డాక్టరు సుబ్బారావు * నాగేశ్వరరావు *
* లింగమూర్తి * వరలక్ష్మి * చంద్రకళ నటించినది *

డైరెక్టరు: ప్రసాద్.

సీడెడ్, బొంబాయి ప్రెసిడెన్సీ, నైజాం, మైసూరు హక్కులకు:

వంకదారి పుల్లయ్య చెట్టిగారు, మల్లికార్జున పిక్చర్సు, గాంధీనగరం: బెజవాడ. H. O. సంస్థాన.

యస్. యల్. నహతా, గవర్నరుపేట: బెజవాడ. (నైజాం: వైసూరులకు).

మీ దుస్తులను సబ్బును పొదుపు చేయండి

1 మురికిని వదల్చడానికి బట్టలను వేడినీటిలో నానబెట్టండి.
2 501 సబ్బును కొలదిగా మైలను తొలగించుటకు సరిపోయినంత మాత్రమే-పట్టించండి.
3 పరిశుభ్రమైన నీటిలో బట్టలను బాగా ఝాడించండి.

ఈ విధంగా చేస్తే సబ్బూ పొదుపు అవుతుంది; బట్టలూ మన్నుతాయి.

501 సబ్బులు



ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

డిస్పోజిల్సు

టెండరు - రద్దు

స్పెషలిస్టు - సర్ప్లస్ - వెహికిల్సు

యు. వి. పార్కు (అగ్రం) లెనుపూరు మరియు వెహికిల్ డిపో (ఆర్మీ) ఆరక్కోణం, టెండరు నెం. DRC/C/800/46.

5-2-47 న జరుగవలసిన పై టెండరుకు సంబంధించిన కొటేషను రద్దు చేయబడినది.

(సం.) హెచ్. ఏ. సూజాన్,
డిప్యూటీ కమీషనర్ (డిస్పోజల్సు) మద్రాసు

ఉడెగోళం పశువులజాత్ర

రాయదుర్గంతాలూకా ఉడెగోళం సమీపమునుండు శ్రీ మద్దానేశ్వరస్వామి దేవాలయమువద్ద మహాశివరాత్రి రథోత్సవము. రాత్ర 19-2-47 నుండి 25-2-47 వరకూ వైభవముగా జరుపబడును. పశువులపోటీ గెలుపొందినవానికి బహుమతి విస్తరింపబడును. అంగడ్డ పెట్టగోరువారు 12-2-47 లోపుగా రాయదుర్గం తహశీల్దారు వారికి 25/రూ. అడ్వాన్సుతో సహా అర్జీ పంపవలెను.

టి. లిప్పిస్వామప్ప,
సర్వాధికారి, రాయదుర్గం 29-1-47

మద్రాసు రేసులు 1946-47

ఫిబ్రవరి విూటింగు
4-2-47 మంగళవారము
"క్లబ్ కప్"

Madras & Andhra S. S. L. C. Public Examination 1948.

14-3-1947 వరకు దరఖాస్తులు తీసుకోబడును.

ఎలిమెంటరీ, హైయర్ గ్రేడ్ ఉపాధ్యాయులు S. S. L. C. పరీక్షకు ప్రయివేటుగా హాజరు కావచ్చును. (G. O. Ms. No. 344, Education, 19th February 1946).

తపాలమూలముగా S. S. L. C. పరీక్షకు చదువుకు యితర్లికి అపూర్వ అవకాశము. విద్యార్థులశాలము. 16-1-47 మొదలు 14-3-48 వరకు.

అర్హతల కోసకనే 14-3-47 వరకు దరఖాస్తులు తీసుకొనుటకు యిన్స్టిట్యూటు కార్యదర్శి అనుమతించిరి.

యింగ్లీషులో తెనుగులోను, అరబములోను చక్కగా వ్రాయబడును. ఇతర పాఠములు తెనుగులోను అరబములోను వ్రాయబడును.

వెంటనే దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తు ఫారము ధర యా. 1/.

Director,
Madras S. S. L. C. Institute, Madura.